జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# స్టేట్ రౌండప్
STATE ROUNDUP

శుక్రవారం | 13 | జూన్ | 2025 | పేజీలు: 22

## ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

చర్లపల్లి జైలులో గోరక్షక్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పినా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

2







## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో 4 కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనంను గురువారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కేజీబీవి పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. రేగొండ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల పునః ప్రారంభం హుస్నాబాద్ నియోజకవర్గం రేగొండ గ్రామంలో గతంలో మూతపడిన ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ తిరిగి ప్రారంభించారు. వేసవి సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో మొదటి రోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలు చల్లి ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగులు అందజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగపాక మల్లవ్వ ఇంటి ..మిగతా 22లో

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 12:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం నాడు సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రస్తుత విద్యా సంవత్సరం మొదటి రోజు కావడంతో విద్యార్థులతో కాసేపు ముచ్చటించి మంచి చదువును అభ్యసించి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 17 క్లాస్ రూమ్స్ ఉన్నాయని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ స్పష్టం ..మిగతా 2లో





## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ప్రభుత్వ బడులలో మెరుగైన సౌకర్యాలు.. నైపుణ్యంగల టీచర్లు

అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య

అంగన్వాడి బాట, బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి , జూన్ 12, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** జిల్లాలోని అన్ని గ్రామాలలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం అందోల్ మండలం ..మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే అధిక ప్రాధాన్యత

618 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు

సన్న బియ్యం, ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

ఇందిరమ్మ ఇండ్ల మహిళలు మధ్యవర్తులను నమ్మొద్దు

ప్రతి సోమవారం లబ్ధిదారుడి ఖాతాలోకి డబ్బులు

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్



**తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం రోజు తాండూర్ పట్టణ శివారులోని వీరశైవ సమాజం ఫంక్షనల్ నందు ఏర్పాటుచేసిన సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్, వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కల్వ సుజాత ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

## జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మొదటి పేజీ తరువాయి...**

చేశారు.అదేవిధంగా జూనియర్ కళాశాలకు రెండు క్లాస్ రూమ్స్ అవసరం ఉన్నందున సర్దుబాటు చేయాల్సిన అవసరం ఉందని ఆదేశించారు.ప్రణాళిక బద్ధంగా తదుపరి చర్యలు చేపట్టాలని జూనియర్ కళాశాల సిబ్బందికి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బందికి కలెక్టర్ సూచించారు.విద్యాబోధనలో అలసత్వం వహించకుండా విద్యార్థులకు చక్కని బోధన అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కమలాద్రి,మండల విద్యాధికారి బుచ్చ నాయక్,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం,ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే అధిక ప్రాధాన్యత



**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా ఎన్నో ఏళ్ళుగా ఎదురు చూస్తున్న పేదవారి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నెరవేరిందని గుర్తు చేశారు. తాండూరు మండలానికి సంబంధించిన 618 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్( మంజూరు) పత్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పంపిణీ చేశామన్నారు.ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండాలనే స్వప్నం కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందన్నారు.నేను ఎమ్మెల్యే గా బాధితులు తీసుకున్న తొలి రోజు రోజు నుండి ప్రతి పేదవాడి కళ నిజం చేయాలనేదే నా ముందున్న లక్షమన్నారు. నేడు ఇంత మంది మహిళ సోదరీమ ణుల కు ఒక అన్నలా, తమ్ముడిలా ఇండ్లు ఇస్తున్నానంటే ఇంతకు మించిన ఆనందం వేరొకటి లేదన్నారు.గత ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని మోసం చేసిందన్నారు. గత 10 సంవత్సరాలలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించలేదని విమర్శించారు.నేడు తాండూర్ నియోజకవర్గంలో ఇళ్లు లేని వారు ఎవ్వరూ కూడ ఉండొద్దు అనేదే నా కళ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనకు దగ్గరగానే ఉన్నారని కావలసినన్ని ఇండ్లు తెచ్చుకుందామన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారులు ఎవరు కూడా మధ్యవర్తులకు డబ్బులు ఇవ్వొద్దన్నారు. ఇల్లు నిర్మించుకున్న ప్రతి లబ్ధిదారుడికి సోమవారం రోజున నాలుగు విడతల్లో రూ.5 లక్షల సహాయం విడతలవారీగా అందిస్తామన్నారు.

మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత రూ 1 లక్ష రూపాయలు, రెండవ బిల్లు స్లాబ్ లెవెల్ గోడలు కట్టిన తర్వాత రూ 1 లక్ష రూపాయలు, మూడవ బిల్లు స్లాబ్ పూర్తి అయినా తర్వాత రూ 2 లక్షలు, నాల్గవ బిల్లు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత రూ 1లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారున్ని ఖాతాకి జమ చేయడం జరుగుతుందన్నారు.

తాండూరు నియోజకవర్గంలో దాదాపుగా రూ 1000 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దారాసింగ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తం చంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెన్నె నాగప్ప, శరణు బసప్ప, రాజ్ కుమార్, వడ్డె శ్రీనివాస్, గుర్రంపల్లి రాందాస్, హర్షవర్ధన్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు,మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**మొదటి పేజీ తరువాయి...**

నేరడి గుంట, వట్టిపల్లి మండలం గట్టుపల్లి లో నిర్వహించిన అంగన్వాడి బాట బడిబాట కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా గ్రామ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.

జిల్లాలో 1249 ప్రభుత్వ పాఠశాలలో ఉన్నట్లు వీటిలో నైపుణ్యం గల 5248 మంది ఉపాధ్యాయులు ఉన్నారు అన్నారు. వీటితోపాటు జిల్లాలో బాలికల కోసం ప్రత్యేకంగా22 కస్తూరిబా పాఠశాలను, పది ఆదర్శ పాఠశాలలు, బీసీ ఎస్సీ ఎస్టీ మైనరునాటి గురుకుల పాఠశాలలు ఉన్నాయన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన వసతుల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో ప్రారంభానికి ముందే అన్ని రకాల వసతులు కల్పించినట్లు తెలిపారు.

జిల్లాలో ఒకటో తరగతి నుండి మూడో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు రెండు జతలు స్కూల్ యూనిఫామ్ దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించి





ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 732211 పాఠ్యపుస్తకాలకు గాను715161 పాఠ్య పుస్తకాలు జిల్లాలోని అన్ని పాఠశాలలకు సరఫరా అయినట్లు తెలిపారు. జిల్లాలో అక్షర సితార శాతం పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా జిల్లాలో అక్షర సత పెంపు కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 64.08 శాతం అక్షరాస్యత పెంచే క్రమంలో జిల్లాలోని 18, 447 మహిళా సంఘాల నుండి 55371 మంది సభ్యులను నిరక్షరాస్యులుగా గుర్తించడం జరిగింది అన్నారు వారిని టార్గెట్ గ్రూపులుగా నేస్తమా ఎనిమిది వందల తొంబై మంది విలేజ్ ఆర్గనైజేషన్ వాలంటీర్లను ఏర్పాటు చేశారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీపీఎం ఎపిఎం సుశీల సహకారంతో వారిని అక్షరాస్యులుగా మార్చడానికి వైద్యున విద్యాపీఠం నుండి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమంలో అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి శుక్రవారం అన్ని పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ పాఠశాల విద్యార్థులకు ప్రీ ప్రైమరీ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యతోపాటు పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల వయసు లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు ప్రీ ప్రైమరీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమం జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, పి డి మెప్మా గీత, ఆర్ డి ఒ పాండు, మార్కెటింగ్ చైర్మన్ జగమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**చర్లపల్లి జైలులో గోరక్షక్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పినా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** ఎంఐఎంకు తొత్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బక్రీద్ అనంతరం మైలార్దేవుపల్లిలో జరిగిన సంఘటనలో అరెస్ట్ అయ్యి రిమాండ్ కు తరలించిన యువకులను గురువారం చర్లపల్లి జైలులో రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ తో కలిసి గోరక్షక్ కార్యకర్తలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పినా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంఐఎం తొత్తులుగా ప్రభుత్వం తొత్తులుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని,ఎంఐఎం కార్యకర్తలను అరెస్టు చేసి దమ్ము కాంగ్రెస్ గవర్నమెంట్ లేదా అని తీవ్రంగా మండిపడ్డారు.

ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి చూస్తుంటే చాలా సిగ్గుచేటుగా ఉందని ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ రోహిన్యాలను, బంగ్లాదేశ్ లను పెంచి పోషిస్తుంది అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్లో ఒక హిందూ కార్యకర్తని ధర్మాన్ని కాపాడే ఒక హిందూ కార్యకర్తని మన గోరక్షకులను కాపాడుకునే బాధ్యతగా కార్యక్రమంలో భాగంగా బక్రీద్ అనంతరం జరిగిన సంఘటనకు వారం ముందు నుంచే పోలీస్ కమిషనర్ కు, మున్సిపల్ కమిషనర్ కు, వాళ్లు వినతి పత్రాలు ఇచ్చి, ఆవులకు సంబంధించిన బొక్కలను చెరువుల దగ్గర పడేస్తున్నారు. ప్రజలు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. అని చెప్పినప్పటికీ రోజు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారో ఎటువంటి పర్మిషన్ లేకుండా డీసీఎంల లోడ్ డంపింగ్ చూస్తున్నారని చెప్పినా కూడా ఎవరు పట్టించుకోలేరు. బొక్కలను తీసుకువచ్చి చెరువు పక్కన చేస్తున్నారని, ప్రజలందరం చాలా ఇబ్బందులకు గురవుతున్నాము. అదే కాకుండా బొక్కలను అక్రమంగా కంపెనీలో సప్లై చేసి కల్తీ నూనెను తయారు చేస్తున్నారన్నారు. వారి పైన కఠిన చర్యలు తీసుకోకపోవడం దాన్ని అడ్డుకోవడం చేతకాదు కాని, ఈ సంఘటనలో హిందూ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు అన్నారు.తక్షణమే ఈ యొక్క అరెస్టులను ఆపాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు.

# భారతీయ జనతా పార్టీ
# 11 ఏళ్ల శ్రమ ఫలించింది

**అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి**




కల్వకుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి): ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి కార్యాశాల కార్యక్రమం ఈరోజు కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో బిజెపి పార్టీ ఆఫీసులో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ యెన్నం శేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు మాట్లాడుతూ ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోంది కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్యతరగతి ప్రజలుగా మార్చిన గొప్ప నాయకుడు మన నరేంద్ర మోడీ అంతేకాకుండా ప్రపంచ దేశాలను ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా రోగానికి వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడు అన్నారు పెహల్గాం తీవ్రవాద దాడిలో తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారు అని అన్నారు

కార్యాశాల కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి పట్టణ కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ బిజెపి సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి,బోడ నరసింహ, పాలకుర్ల రవిగౌడ్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు ఎరుకలి అభిలాష్ గౌడ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు నాప శివ, పెద్దారి పర్వతాలు, కార్యదర్శులు తగుల వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనరసింహ, కార్యవర్గ సభ్యుడు, నార్లకంటి రమేష్, భూత్ అధ్యక్షులు శశి గౌడ్, అఖిల్ చారి, రమేష్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**



గద్వాల జూన్12(ప్రజాజ్యోతి ప్రతినిధి): బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి, జిల్లాను బాల కార్మిక రహిత ప్రాంతంగా మార్చే దిశగా పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ అన్నారు.గురువారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా కార్మిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,బాలలకు ఉజ్వల భవిష్యత్తు కల్పించడం మనందరి బాధ్యత అన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బాలలు కార్మికులుగా మారుతున్నారని,అటువంటి వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.చట్టానికి వ్యతిరేకంగా బాలలను పనిలో చేర్పించుకుంటే శిక్ష తప్పదన్నారు.బాల్యాన్ని పరిరక్షించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని, సంబంధిత శాఖలు,యంత్రాంగాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**మృతుని కుటుంబాన్ని పరామర్శించిన**
**జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ**




మల్దకల్ జూన్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామానికి చెందిన తెలుగు పరశు రాముడు (45) తన ఇంటి సర్వీసు వైరు సరి చేసే క్రమంలో విద్యుత్ షాక్ గురై మరణించాడు. మృతుని భార్య తెలుగు శారదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు మల్దకల్ ఎస్సై నందికర్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.తెలుగు పరుశరాముడు విద్యుత్ షాక్ తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరితమ్మ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు చరవాణిలో మాట్లాడి,విద్యుత్ షాక్ మృతి చెందిన మృతుడి కుటుంబానికి ప్రభుత్వ బెనిఫిట్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు,డి.ఆర్.శ్రీధర్, టిఎన్ఆర్ జగదీష్,పాతపాలెం ఆనంద్ గౌడ్,అరగిద్ద బాలకృష్ణ నాయుడు,దడవాయి నర్సింహులు,చేపల చిన్న ,ఓబులోనిపల్లి పరుశరాముడు,పావనంపల్లి రామాంజనేయులు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ బడిలోనే పిల్లల సంపూర్ణ వికాసం

**మండల విద్యాశాఖ అధికారి బాలకిష్టప్ప**




నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్12: నైపుణ్యం గల ఉపాధ్యాయుల బోధనతో ప్రభుత్వ బడుల్లోనే పిల్లల సంపూర్ణ వికాసం సాధ్యమని మద్దూర్ మండల విద్యాశాఖ అధికారి బాలకిష్టప్ప అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బడిబాట ప్రచార రథం పెదిరిపాడు పాఠశాలలకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తపస్ సామాజిక బాధ్యతతో చేస్తున్న వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ప్రచార రథం పెదిరిపాడు గ్రామంలో ప్రచారం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా తపస్ నాయకులు గురునాథ్ రెడ్డి,కురుమయ్య,మద్దూరు మండల అధ్యక్షులు రవీందర్, నాయక్, రవీందర్ రెడ్డి, స్వప్న, వెంకటనరసింహ,శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు

## గెలుపొందిన వారికి బహుమతులు అందజేత



దేవరకద్ర జూన్ 12 ప్రజా జ్యోతి మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగినఏరువాక పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఎద్దుల బండి పోటీలలో గెలుపొందిన వారికి 10 తులాల వెండి కడియం ను మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికి రెండు తొలాల వెండి కడియంను గురువారం స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణము వద్ద దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఒ బి సి కార్యవర్గ సభ్యుడు దేవన్నసాగర్, కొండా వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్య నారాయణ, రా సాల రాజు, కొంద నాగిరెడ్డి, తిమ్మన్న, నాట్లలి కృష్ణయ్య, రాంబాబు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో యువకుడు మృతి



మల్దకల్ జూన్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అడవిరావుల చెరువు గ్రామానికి చెందిన పెద్ద కిష్టన్న,అక్కమ్మల కుమారుడు నాగరాజు(20)తన సొంత పొలం దగ్గర గుడిసెలో మంగళ వారం రాత్రి నిద్రిస్తుండగా గుర్తుతెలియని పాము కాటు వేయడంతో,చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా,చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 12 గంటలకు చనిపోయాడు .మృతుని తండ్రి పెద్దకిష్టన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

# జడ్చర్లలో భారీ వర్షం

**కురిసిన వర్షం...రైతన్న హర్షం**



జడ్చర్ల : జూన్ 12 (ప్రజాజ్యోతి) జడ్చర్ల నియోజకవర్గ వ్యాప్తంగా జడ్చర్ల, మిడ్జిల్, బాలనగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ, మండలల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుండి బుధవారం తెల్లవారుజామున వరకు మోస్తరు వర్షం నుండి భారీ వర్షం కురవడంతో రైతులు ఆనందంగా పోలంబాట పట్టారు. ఏరువాక పౌర్ణమి కావడంతో వ్యవసాయ పరికరాలను శుభ్రం చేసి కాడేఎద్దులు నాగళ్లకు పూజలు చేసి పొలాలకు కదిలారు. కొందరు దుక్కులు దున్నగా మరికొందరు విత్తనాలు వేశారు. ఇప్పటికే విత్తనాలు వేసిన వారు ఆనందంతో ఉబ్బితబ్బి అవుతూ హర్షం వ్యక్తం చేశారు. రైతన్నలు కాగా బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో రైతులు పంట సాగుకు విత్తనాలు విత్తేందుకు కదిలారు.

# బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శిగా అనీష్ వర్మ



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూన్12 ( ప్రజా జ్యోతి) : రాంగోపాల్ పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిగా సికింద్రాబాద్ పాన్ బజార్ కు చెందిన అనీష్ వర్మ నియమితులయ్యారు. ఈ మేరకు డివిజన్ అధ్యక్షుడు భవర్ లాల్ సందీప్ వర్మ నుండి ఆయన కు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అనీష్ వర్మ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డికి, మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు గుండగోని భరత్ గౌడ్ కు, డివిజన్ అధ్యక్షుడు భవర్ లాల్ సందీప్ వర్మకు, స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్రకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాయశక్తుల పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ నరసింహ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ పాత్రికేయులు**




కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) : జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జన్మదినం సందర్భంగా సీనియర్ పాత్రికేయులు కోటగడ్డ శ్రీనివాస్, పంతం వెంకటేశ్వర్లు, కుల్ల రాజు ఇన్స్పెక్టర్ నరసింహ కు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పాత్రికేయులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో ఉత్తమ పదవులు పొందాలని కొనియాడారు.

# మహిళలకు వరంగా మారిన నవరత్నాలు



**మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సొంత నిధులతో ఉచితంగా మహిళలకు నైపుణ్య శిక్షణ**

**ఈ శిక్షణ పొందిన వారికి బ్యాంకు రుణాలు**

**మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందిన మహిళలకు 30-40% వరకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాయి.**

**ఈ నెల 17 న మొదటి బ్యాచ్ అభ్యర్థులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్ల ప్రధానం**

మహబూబ్ నగర్ జూన్ 12 ( ప్రజా జ్యోతి ప్రతినిధి ) మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం మహిళలకు వరంగా మారిందని మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం పర్యవేక్షకులు గుండా మనోహర్ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రంలో రెండవ బ్యాచ్ పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎంతో మేధోమథనం చేసి మహిళలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన కేంద్రమే మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా కేంద్రం అని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఈ శిక్షణా కేంద్రంలో కంప్యూటర్, బ్యూటీషన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ లలో శిక్షణ ఉచితంగా ఇస్తున్నామని , ఇప్పటి వరకు మొదటి బ్యాచ్ లో 217 మంది శిక్షణ పూర్తి చేసుకోగా, రెండవ బ్యాచ్ లో 247 మంది విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా సెంటర్ లో శిక్షణ పొందిన మహిళలు 30-40% వరకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాయని, మిగతావారు కూడా తమ ఇంటి దగ్గరనే స్వయం ఉపాధి పొందుతున్నారని , ఇక్కడ శిక్షణ తీసుకొని, ఏదైనా యూనిట్ ప్రారంభించాలనుకునే వారి కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు ఎమ్మెల్యే బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు ఇప్పిస్తూ సహకారం అందిస్తున్నారని, ఇప్పటికే మొదటి బ్యాచ్ పూర్తిచేసుకున్న కొందరు వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు పొంది స్వతహాగా యూనిట్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 17 వ తేదిన మొదటి బ్యాచ్ పూర్తి చేసుకున్న వారికి గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా సర్టిఫికెట్లను అందజేస్తామని, అదే రోజు రెండవ బ్యాచ్ వారికి ఫేర్వెల్ పార్టీ ఇస్తున్నట్లు తెలిపారు. మూడవ బ్యాచ్ కు అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఆసక్తి గల వారు అప్లై చేసుకోవాలని,

వచ్చే బుధవారం తరగతులు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా మహిళలు ఈ కోర్సులో ఉచితంగా ప్రవేశం పొందవచ్చు అని,

అందుకు సంబంధించిన ఫీజును ఎమ్మెల్యే చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఫస్ట్ నవరత్నాలు శిక్షణా

కేంద్రం ఇంచార్జీ నిజలింగప్ప, ఎమ్మెల్యే పి.ఎ. అనిల్, సెట్విన్ సంస్థ ఇంచార్జీ విజయ్ కుమార్, మహబూబ్ నగర్ ఫస్ట్ ఫ్యాకల్టీ గౌతమి, భవాని, కవిత, అనూష తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయి

**:జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**




గద్వాల జూన్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి): భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలను పరిష్కారమవుతాయని జిల్లా అదునపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు.గురువారం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూములపై రైతులకు పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు.అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరిష్కారం చూపుతుందన్నారు.ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని తెలిపారు.రైతులు తమ భూ సమస్యల వివరాలతో సంబంధిత ఫారాలను నింపి సమర్పించాలని సూచించారు.అధికారులు ప్రతిరోజూ దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్డేట్ చేయాలనీ ఆదేశించారు.ఫారాల స్వీకరణ నుండి ఆన్‌లైన్ నమోదు వరకు ప్రతి దశలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు.రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని,భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేందర్,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో పార్ధవి నాగశ్రీ ఉత్తమ ప్రతిభ

**ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు**

**అందరిని ఆకర్షించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన రుహానీ కూచిపూడి డాన్స్ అకాడమీ కళాకారిణి**



కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కవులు, కళాకారులు, గాయకుల పోరాట పట్టినతోనే తెలంగాణ రాష్ట్ర సాధించామని బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రవీంద్రభారతిలో సాంస్కృతిక జానపద నృత్య కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి రుహానీ కూచిపూడి డాన్స్ అకాడమీ వారి కళాకారులు పాల్గొన్నారు. నిజాంపేట్ కి చెందిన పొట్లూరి పార్ధవి నాగాశ్రీ ఉత్తమ ప్రదర్శనాతో అందరిని ఆకట్టుకుంది. కూచిపూడి నృత్యంతో అందరిని ఆకర్షించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన పొట్లూరి పార్ధవి నాగశ్రీ కి బంగారు తెలంగాణ అవార్డును బహుకరించి, శాలువాతో సన్మానం చేసి ప్రశంసపత్రాన్ని అందజేశారు. తెలంగాణ ఫోక్ అకాడమీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే రవీంద్రభారతిలో ఏర్పాటు చేసినటువంటి బంగారు తెలంగాణ కార్యక్రమానికి హాజరైన అతిథులకు కళాకారులకు, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# భరోసా, షి టీం, సఖి కేంద్రాల ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా ఎస్పీ, టి. శ్రీనివాస రావు**




**గద్వాల జూన్ 12 (ప్రజా జ్యోతి)** జిల్లా కేంద్రం లోని రెవెన్యూ కాలనీలో ఉన్న భరోసా, షి టీం మరియు సఖి కేంద్రాలను జిల్లా ఎస్పీ, టి. శ్రీనివాస రావు ఆకస్మికంగా సందర్శించి కేంద్రాల నిర్వహణ , సిబ్బంది విధులను పరిశీలించారు. అందులో బాగంగా భరోసా కేంద్రాన్ని సందర్శించి కాన్ఫరెన్స్ హాల్, డైనింగ్ హాల్, మెడికల్ రూమ్, సపోర్ట్ పర్సన్, స్టేట్మెంట్ రికార్డు, కౌన్సిలింగ్ రూమ్ లను పరిశీలించి భరోసా సిబ్బంది యొక్క పనితీరు మరియు రోజు వారి కేసుల గురించి తెలుసుకోవడం జరిగింది. లైంగిక వేధింపులకు గురై భరోసా కేంద్రానికి వచ్చే బాధితుల కు ఒకే గొడుగు కింద అన్ని సేవలు నిర్ణిత సమయంలో అందించాలని, వారికి తగిన సహాయం కూడా సకాలంలో అందేలా చూడాలని తెలియజేస్తూ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది.షి టీం కేంద్రాన్ని సందర్శించి రిసెప్షన్, కౌన్సిలింగ్ మరియు రైటర్ రూమ్ లను, రికార్డ్స్ ను పరిశీలించారు. నేటి నుండి విద్యా సంస్థలు




ప్రారంభము అవుతునందున రోజు ఒక చోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గుర్తించిన హాట్ స్పాట్స్ లలో పకడ్బంది గా నిఘా ఉంచాలని ఆదేశించారు. భరోసా, షి టీం కేంద్రాల నిర్వహణ పై ఎస్పీ గారు సిబ్బందిని అభినందించారు. అనంతరం సఖి కేంద్రాన్ని సందర్శించి సెంటర్ ఫంక్షనింగ్ ను, సిబ్బంది విధులను పరిశీలించారు. అక్కడ బాధిత మహిళలకు అందిస్తున వసతి, భోజనం ఏర్పాట్లు, అందుతున్న కౌన్సిలింగ్, వస్తున్న కేసులు మొదలగు అంశాల గురించి ఇంచార్జి అధికారి శోభా ఎస్పీ గారి కి వివరించారు. ఎస్పీ వెంట గద్వాల టంగుటూరి శ్రీను, గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ ,భరోసా, షి టీం, స్వాతి, కోఆర్డినేటర్ శివాని,సఖి కేంద్రం ఇంచార్జి శోభా, భరోసా, సఖి , షి టీం సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 19న ఐఎఫ్ఎల్ రైట్స్ ఇష్యూ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** ఐఎఫ్ఎల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ రైట్స్ ఇష్యూ నుండి రూ.49.14 కోట్లు సేకరించడానికి ఆమోదం పొందిందని ఐఎఫ్ఎల్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వ్యవసాయ వస్తువుల దిగుమతి, ఎగుమతి, వ్యాపారంతో సహా వ్యవసాయ వస్తువుల వ్యాపారంలో నిమగ్నమైన ఐఎఫ్ఎల్ ఎంటర్ప్రైజెస్ లిమిటెడ్ యొక్క రూ.49.14 కోట్ల హక్కుల ఇష్యూ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ ప్రతాప్‌కుమార్ థక్కర్ ఆధ్వర్యంలో జూన్ 19న సబ్స్క్రిప్షన్ కోసం ప్రారంభమై జూన్ 30 వరకు తెరిచి ఉంటుందన్నారు.

## ముత్తూట్ ఉద్యోగుల రివార్డుల కేసులో కోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** ముత్తూట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ.11.92 కోట్ల రివార్డుల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన ఘటనలో తదుపరి దర్యాప్తుకు హాజరు కావాలని నిందితుడిని హైకోర్టు ఆదేశించిందని ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ముత్తూట్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓగా సస్పెండ్ అయిన థామస్ పి.రాజన్, ముత్తూట్ ఫైనాన్స్‌లో దక్షిణ భారత దేశానికి బిజినెస్ పెర్ఫార్మెన్స్ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్‌గా గతంలో పనిచేసిన రంజిత్ కుమార్ రామచంద్రన్ ఇద్దరూ ప్రస్తుతం కొనసాగుతున్న దర్యాప్తు అధికారి ముందు తదుపరి విచారణకు జూన్ నెలలో హాజరు కావాలని కేరళ హైకోర్టు ఆదేశించినట్లు తెలిపారు.

## ఉచిత యూనిఫామ్లు, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్లు, పాఠ్య పుస్తకాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వారి చేతులమీదుగా పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం అయిన మొదటిరోజునే తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్లు, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ అందించడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత పుస్తకాలు, యూనిఫామ్లు పంపిణీ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా ప్రభుత్వ పాఠశాల విద్యను మరింత సమర్థవంతంగా అందరికీ అందుబాటులోకి తీసుకువస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, అంజయ్య యాదవ్, జి.గోపాల్, సత్యనారాయణ, సుధాకర్, లక్ష్మీ, పాఠశాల సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుందర్ రావు, ఏ ఏ పి సి చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత**



**గద్వాల జూన్ 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):** పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 14న,నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు.శుక్రవారం తన ఛాంబర్ లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు.ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు.ఈ నెల 14న,గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.రాజీ పద్ధతిలో క్రిమినల్ కేసులు, అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని, డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే,చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని కోర్టులలో క్రిమినల్, సివిల్,చిన్న చిన్న కుటుంబ కలహాలు,సరిహద్దు వివాదాలు,వివాహ కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ,దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు.రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. గతంలో 6,900 కేసులు పరిష్కరించి మన జిల్లా రాష్ట్రంలో10వ స్థానంలో నిలిచిందని తెలిపారు.లోక్ అదాలత్ ప్రతి రోజూ అందుబాటులో ఉంటుందని,ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంప్రదించవచ్చని,అథారిటీ వారు ఉచిత న్యాయవాదిని అందించి,పూర్తిగా ఉచితంగా సమస్య పరిష్కారానికి తగిన న్యాయ సహాయం కల్పిస్తారని తెలిపారు.జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.

## పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించండి



**ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టయ్య కేశంపేట జూన్ 12 (ప్రజాజ్యోతి)** విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కేశంపేట ఇన్చార్జి ఎంపీడీవో కిష్టయ్య సూచించారు. మండలంలోని పాపిరెడ్డి గూడ, దత్తాయపల్లి, గ్రామాల్లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో చేరిన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫార్మ్స్ ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చదువుకుంటే భవిష్యత్తులో వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోని చదివించాలని కోరారు. ఆయా గ్రామాల్లో పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హీరో నానీతో ఐటీసీ ఆశీర్వాద్ మసాలా క్యాంపైన్  ప్రారంభం




హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణాల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరువాత, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులుహపాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడిందని, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానీతో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు.  ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ కాంపైన్, రోజూవారీ సూపర్ స్టార్, గృహిణిని తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నానీ యొక్క తోటి స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించ బడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ కాంపైన్, 'దమ్ము మీదే, స్టార్ మీరే' పై ఇతివృత్తం రూపొందించ బడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారులపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానీతో సహ నటుడుగా మారే అవకశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన శైలుల ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చుని, సినిమా స్టైల్ మాయాజాలాన్నిహప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

### మండల విద్యాధికారి కే.బుచ్చా నాయక్



శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 12: ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని శివ్వంపేట మండల విద్యాధికారి కే.బుచ్చ నాయక్ అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మెదక్ జిల్లా శివ్వంపేట మండల విద్యాధికారి బుచ్చానాయక్ సందర్శించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆయన సూచించారు.ప్రైవేటు పాఠశాల ల మోజులో పడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన అభిప్రాయపడ్డారు.విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రమశిక్షణ కూడా లభిస్తుందని ఆయన అన్నారు.పౌష్టిక ఆహారంతో పాటు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్స్ కూడా ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.శివ్వంపేట మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని ఆయన వివరించారు.ప్రతి సంవత్సరం విధంగానే,ప్రస్తుత సంవత్సరం కూడా ప్రతిరోజు అన్ని పాఠశాల ల పనితీరుతో పాటు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను ప్రతిరోజు సమీక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గోమారం ఎస్సీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీణ కుమారి.ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 23న జర్నలిస్టుల రిలే దీక్షలు




### స్థానిక శాసన సభ్యులకు జిల్లా కలెక్టర్ అధికారులువిన్నవించిన...చర్యలు లేవు

### ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ ల కోసమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పోరాటం

### వాకిట అశోక్ కుమార్ జిల్లా అధ్యక్షులు.

మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి ) జూన్ 12: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ ల కోసం ఈ నెల 23 వ తేదీ నుండి ధర్నా చౌక్ రిలే దీక్షలు చేపడుతుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో విఫలమైందని మండి పడ్డారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఇండ్లు రాని జర్నలిస్ట్ లకు ఇండ్లు ఇచ్చి ఆదుకుంటామని చెప్పి జాబితా తీసుకొని నేటి వరకు  ఎలాంటి కార్యాచరణ చేపట్టలేదని ఆయన తెలిపారు.ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ లు ప్రెస్ క్లబ్ వేదిక గా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేశామని అయిన కూడ ఆయన ఇందిరమ్మ ఇండ్ల జాబితా లో నిరుపేద జర్నలిస్ట్ ల పేర్లు పెట్టక పోవడం విడ్డూరమన్నారు .

ఇదే ఇండ్ల  విషయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్  జిల్లా నాయకులు శాసన సభ్యులు యెన్నం కు కలసి జర్నలిస్ట్ ల సమస్యలు క్లుప్తంగా తెలియజేశామని, మొదట  కోర్టు కేసులు వేసుకున్న జర్నలిస్ట్ ల సమస్యలు తేల్చాలని, జేజే ఆర్ మౌలాలి గుట్ట వద్ద జర్నలిస్టులకు ఇచ్చిన ఇంటి పట్టాల విషయం లో గత ప్రభుత్వం ఇండ్లు హ్యాండవర్ చేయలేదని , వెంటనే తాసిల్దార్ కలెక్టర్ తో మాట్లాడి  ఇండ్ల తాళం చేతులు ఇప్పించి మౌలిక సదుపాయాలు కల్పించాలని , తదుపరి ఇండ్లు రాని నిరుపేద జర్నలిస్ట్ లకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనీ వినతి పత్రం ఇచ్చామని వాకిట అశోక్ కుమార్  తెలిపారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ ,ఫౌండర్ యాదగిరి లు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పాలకులు నిరుపేద  జర్నలిస్టుల ఇండ్ల కేటాయింపు పట్ల నిర్లక్ష్య ధోరణి తగదన్నారు. వాస్తవానికి బిపిఎల్ కింద దక్కాల్సిన ఇండ్లు అనర్హులకు దక్కినప్పటికిని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యమా పాలకుల అసమర్ధత నా అర్థం కావడంలేదని విచారం వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 25 లో ఎస్వీఎస్ గుట్టపై అనర్హులను గుర్తించి వారి పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బుల్డోజర్లు పెట్టి అధిక స్థలం కబ్జా చేసి ఇండ్లు నిర్మాణం చేసిన వాటిని కూల్చివేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొహమ్మద్ రఫీ, పరిపూర్ణం  మాట్లాడుతూ పేద జర్నలిస్టుల కోసం నిర్వహించే రిలే నిరాహార దీక్షలకు మహబూబ్ నగర్  నియోజకవర్గంలోని నిరుపేద జర్నలిస్టులంతా  ఇండ్లు రాని వారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఫెడరేషన్ వ్యతిరేకుల సస్పెన్షన్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కు వ్యతిరేకంగా పనిచేసిన పలువురిని సస్పెండ్ చేస్తూ సమావేశంలో తీర్మానించినట్లు బండి విజయకుమార్ తెలిపారు. ఇటీవల జరిగిన మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ ఎన్నికలలో యూనియన్ ప్యానల్ కు వ్యతిరేకంగా లోపాయికారిగా ప్రత్యర్థులకు మద్దతు తెలిపిన సూర్య  శివకుమార్,

ఫోటో స్టూడియో కృష్ణ , చంద్రశేఖర్ గౌడ్. మరి కొంతమందిని ఫెడరేషన్ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొలకల పల్లి గోపాల్. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు  పసుపుల శ్రీనివాస్. వర్కింగ్ ప్రెసిడెంట్ గండేటి నరసింహా. నాయకులు రామకృష్ణ. లెనిన్  నర్సింలు.మహిపాల్ రెడ్డి. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను వేధింపులకు గురిచేస్తే ధైర్యంగా షీ  టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలి




మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 12 (ప్రజా జ్యోతి): గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండలం పులిమామిడి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు,ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్, రాంగ్ కాల్, రాంగ్ మెసేజ్, సైబర్ నేరాలు మొదలగు విషయాల పై విద్యార్థులకు, తల్లిదండ్రులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నెంబర్ 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. అలాగే ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఓరగన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం,బాల్య వివాహాలు చేపించడం జరుగుతుంది.  ఇలాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరైన
# జాప్యం ఎందుకు వహిస్తున్నారు

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరైన పనులలో మాత్రం జాప్యం ఎందుకు వహిస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా భరత్ నగర్ నాళా పనులు పరిశీలించి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాలా పనుల్లో జాప్యం లేకుండా ఇక్కడ కాలనీవాసులు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉన్న స్థలంలోనే నాలా విస్తరణ పనులు చేపట్టాలని అవసరమైతే కుడి పక్కన ఉన్న స్థలాన్ని సేకరించి పనులు చేపట్టాలి కానీ ప్రజల్ని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు గట్టి సూచన చేశారు. పనులు కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఫతేనగర్ లోని ప్రధాన సమస్య అయిన ఫ్లై ఓవర్ వద్ద పాదయాత్ర నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న ప్రజలను సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు. అలాగే నిరుపేదలు ఎక్కువగా ఉండటం కారణంగా వారికి టీ.డి.ఆర్ కాకుండా మార్కెట్ వ్యాల్యూకు అధికంగా నష్టపరిహారం అందించాలని కోరారు. ఆనాడు బాలానగర్ ఫ్లైఓవర్ నిర్మాణంలో ఈ విధంగానే చేసామని గుర్తు చేశారు. అనంతరం ఫతేనగర్ వార్డ్ ఆఫీసు నందు అన్ని విభాగాల అధికారులు అసోసియేషన్ సభ్యులతో ఏర్పరచిన సమావేశంలో పాల్గొని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరైన కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్య ధోరణి తో ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు ముందుకు సాగడం లేదని ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాలనగర్ ఫ్లైఓవర్ ను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే ముస్లిం, హిందూ స్మశానవాటికలు పనులు పెండింగ్లో ఉన్నవి పూర్తి చేయాలని, ఎక్కడెక్కడ నాళాలు, రోడ్లు మరమ్మత్తులు ఉన్నాయో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లో నిర్మించిన ఎస్ టి పి ప్లాంట్ ద్వారా నాళాలో మురికి నీరు పారకుండా మూసీ నదిలోకి మంచినీరు పోతుందని, ఎస్టిపి ప్లాంట్లు కూకట్ పల్లి నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు మూడు పూర్తి కావచ్చాయని, ఆనాడు అప్పటి మంత్రిగా ఉన్న కేటీఆర్ చొరవతో ఈ పనులు పూర్తి చేసుకోగలిగామని, ఇలా ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలకు ఎక్కడ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు సాగేవారని,



నేడు నిధులు మంజూరైన అభివృద్ధికి ఆమడ దూరంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తోందని అన్నారు. ఫతేనగర్ ఫ్లైఓవర్ పనులు జాప్యం చేస్తే ప్రజలకండగా నిలబడడానికి ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, అన్ని విభాగాల అధికారులు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఆరంగర్ చౌరస్తాలో
# ప్రైవేట్ స్కూల్ బస్సుల పై ఆర్టీఏ అధికారుల తనిఖీలు

## నిబంధనలు పాటించని ఐదు ప్రైవేట్ స్కూల్ బస్సులపై కేసులు నమోదు

## నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ బస్సులు నడిపితే చర్యలు తప్పవు- అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉపాసిని

**రాజేంద్రనగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** పాఠశాలలు పునర్ ప్రారంభం కావడంతో ఆర్టిఏ అధికారులు కూడా ప్రైవేట్ స్కూల్ బస్సులపై కొరడా ఝులిపించారు. గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ ఆరంగర్ చౌరస్తాలో రంగారెడ్డి జిల్లా ఆర్టిఏ డిప్యూటీ కమిషనర్ సదానందం ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్ బస్సులపై అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉపాసని ఆధ్వర్యంలో ముమ్మర ఇంకా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిబ్బందులను పాటించని ఐదు ప్రైవేట్ స్కూల్ బస్సుల పై కేసులు నమోదు చేశారు.




ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్కటి తగ్గిన కేసులు తప్ప అన్నారు. శ్రీ వైష్ణవి ప్రైవేట్ కళాశాలకు చెందిన బస్సులో 32 సీటింగ్



కెపాసిటీ ఉంటే అందులో 64 మంది విద్యార్థులను ఎక్కించి తీసుకెళ్తున్నారు. కెపాసిటీకి మించి విద్యార్థులను తరలించడంతో కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగుతాయని అన్నారు.

# బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక




**కల్వకుర్తి జూన్ 12( ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కల్వకుర్తి మండలానికి చెందిన నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారుఉపాధ్యక్షులుగా బాలకృష్ణ పుట్ట మల్లేష్, సోమ సువర్ణ, రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీలుగా బచ్చలకూర శ్రీశైలం ఎం శ్రీనివాసులు,సెక్రటరీలుగా సైదులు గౌడ్, లింగారెడ్డి, స్వరూప, ఎం శ్రీలతకోశాధికారి – రాఘవేంద్ర చారి కార్యవర్గ సభ్యులుగా 34 మంది ఎన్నికయినట్లు కల్వకుర్తి మండల బిజెపి సంస్థగత ఎన్నికల అధికారి మొగిలి దుర్గ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ బాబీ దేవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, నాయకులు బండెల రామచంద్ర రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, గౌడ్, బోడ నరసింహ, సింగల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, బకి కుమార్ , తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో నూతన టెక్నాలజీ తో విద్యా బోధన

## ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ

## ఆడంబరంగా విద్యా సంవత్సరం ప్రారంభ వేడుకలు



**కల్వకుర్తి జూన్ 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో నూతన టెక్నాలజీతో విద్యా బోధన అందిస్తున్నామని ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తోరణాలతో బెలూన్స్ తో అందంగా అలంకరించి నూతన విద్యా సంవత్సరం కు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు స్వాగతం పలికారు .అనంతరం విద్యార్థులకు నోటు బుక్కులు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ అందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ మార్చాల పాఠశాల విద్యా పరంగా అన్ని వసతులు కలిగి ఉన్నదని డిజిటల్ క్లాస్ రూమ్ లు , కంప్యూటర్ ల్యాబ్ సైన్స్ ల్యాబ్ మాథ్స్ ల్యాబ్ వంటి సౌకర్యాలు కలిగి ఉన్నదని గత సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో డివిజన్ స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మా రెడ్డి



మహబూబ్ నగర్ జూన్ 12 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )మిడ్జిల్ మండలంలోని బోయిన్ పల్లి గ్రామానికి సంబంధించిన, స్లేట్ గ్రామర్ స్కూల్ మిడ్జిల్ కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి కుమారుడు హిమ వంశీకర్ రెడ్డి ఈ నెల 9న అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మరియు అదే గ్రామానికి చెందిన ఎరుకలి బాలయ్య, (70) అనారోగ్యం బాధపడుతూ గురు వారం మృతి చెందడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆ గ్రామ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరాయణరెడ్డి ఎరుకలి బాలయ్య అంత్యక్రియలకు 5000/- రూ. ఆర్థిక సహాయం ఆ గ్రామ మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరాయణరెడ్డి, చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మరియు ఆ గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కోసం వివిధ కాలనీ మరియు బస్తి ప్రజలు

### నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి వినతిపత్రాలు



కుత్బుల్లాపూర్ జూన్ 12(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వివిధ కాలనీ మరియు బస్తి ప్రజలు మౌలిక సదుపాయాలు కల్పించాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి తెలియజేసి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం హన్మంతన్న సానుకూలంగా స్పందించి సదురు అధికారులతో మాట్లాడి విలైయింత త్వరలో పనులు పూర్తి చేయిస్తానని తెలిపారు.

## మహాదేపల్లి గ్రామపంచాయితీ లో ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం.. ఎంపీడీవో రమేష్ బాబు



కల్హేర్. 12.జూన్.ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం మహాదేవుపల్లిలో గ్రామంలో గురువారం కల్హే ర్ ఎంపీడీఓ రమేష్ బాబు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులలు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్లు నిర్మించు కోవాలని సూచించారు. వెంటనే బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి, లబ్దిదారులు గ్రామానికి చెందిన ప్రజా నాయకులు పాల్గొన్నారు

# జడ్చర్లలో భారీ వర్షం

### నేతాజీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ జామ్

### ఘటన స్థలానికి వెంటనే చేరుకున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### భారీ వర్షంలో తడుస్తూనే పరిస్థితి సమీక్షిస్తూ ట్రాఫిక్ ను నియంత్రించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### వర్షపు నీటికి రోడ్డుపై వరద-డ్రైనేజీ సమస్యలపై చర్యలకు తీసుకుంటాం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి









జడ్చర్ల జూన్ 12 (ప్రజా జ్యోతి) జడ్చర్లలో గురువారం రోజు కురిసిన భారీ వర్షం కారణంగా, జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ చౌరస్తా వైపు వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరింది. ఈ కారణంగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి తక్షణమే ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఎమ్మెల్యే , వరద నీటిని రహదారి పక్కకు మళ్లించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాక, ట్రాఫిక్ నియంత్రణలో స్వయంగా పాల్గొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గత ప్రభుత్వ హయాంలో నల్లకుంట చెరువుకు నీరు చేరే ప్రధాన కాల్వలను పూడ్చి వేయడంతో పాటు, పట్టణ డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యంగా నిర్వహించిన ఫలితంగా ప్రతి వర్షంలో జడ్చర్లలో ఈ సమస్యలు తలెత్తుతున్నాయి" అని విమర్శించారు. ఇలా ఉండకూడదనే ఉద్దేశంతో, తాను ఎమ్మెల్యే అయ్యాక పట్టణంలో వర్షపు నీరు నిలకడ లేకుండా సజావుగా వెళ్లిపోడానికి అవసరమైన స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మించేందుకు రూ.14 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందనీ, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు

### హౌసింగ్ బోర్డ్ స్థలాలు అమ్మిన నిధుల్లో కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధికి కొంతైనా కేటాయించండి

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) : హౌసింగ్ బోర్డ్ లోని స్థలాలు అమ్మడం ద్వారా 142 కోట్ల రూపాయలు వచ్చాయని ఈ నిధుల్లో కనీసం కొంతైనా కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధికి కేటాయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఏనాడు కూడా ప్రజలకు ఉపయోగపడే విధంగానే ముందుకు వెళ్లాం కానీ ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏదైనా ఖాళీ స్థలం ఉంటే ప్రజలకు ఉపయోగపడే పార్కులు కానీ కమ్యూనిటీ హాల్స్ లేదా స్మశానవాటికలు, బడులు, గుడులు, చర్చ్, మసీదు, క్రీడా ప్రాంగణాలుగా తీర్చిదిద్దేవారమని కానీ నేడు ప్రజల గురించి ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ధ్వజమెత్తారు. అందువలనే ఇలా స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవడం తప్ప ప్రజల గురించి ఆలోచన లేకపోవడాన్ని విచారం వ్యక్తం చేశారు. కనీసం హౌసింగ్ బోర్డ్ ద్వారా వచ్చిన ఈ 142 కోట్ల రూపాయల్లో కొంతైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా నియోజకవర్గానికి కేటాయించాలని కోరారు. ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా హైద్రాబాద్ లోఈ విధంగానే స్థలాలు అమ్మకోవడం సొమ్ము చేసుకోవడం తప్ప మంచి చేయాలని ఆలోచన ఉండదని, ఆనాడు కాంగ్రెస్ మంత్రి కూడా ఈ విధంగానే హౌసింగ్ బోర్డ్స్ స్థలాలమ్మి 3000 కోట్ల రూపాయలు సొమ్ము సేకరించారని బి ఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ స్థలాలన్నీ కాపాడుకుంటూ వచ్చామని మళ్లీ తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమ్మడం మొదలు పెట్టారని తెలిపారు

## హయత్ నగర్ డివిజన్ లో మధుయాష్కీ పర్యటన

### బాతుల చెరువు సుందరీ కరణ, కుమ్మరి కుంట పై రహదారి విస్తరణకు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని వెల్లడి



అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 12 (ప్రజా జ్యోతి) టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గురువారం హయత్ నగర్ డివిజన్ లో పర్యటించారు.హయత్నగర్ పాత గ్రామంలోని పార్కును పరిశీలించారు. పీర్ల కొట్టం స్థలాన్ని పరిశీలించిన ఆయన స్థానిక ముస్లిం సోదరుల కోరిక మేరకు వెంటనే రేకులతో షెడ్డు నిర్మిస్తామని పేర్కొన్నారు.హయత్ నగర్ కుమ్మరి కుంట,బాతుల చెరువులను పరిశీలించారు. చెరువులో నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉంటుండడంతో వేసవికాలంలో బోర్లు కూడా పనిచేయడం లేదని స్థానికులు వివరించారు.పూడికతీత పనులు చేపట్టితే బాగుంటదని వివరించారు. చెరువుల్లో డ్రైనేజీ కలపడం అడ్డగోలుగా చెత్తాచెదారం పడేయడం తో ఇబ్బందులు పడుతున్నట్లు పరిసర ప్రాంతం ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ బాతుల చెరువు కట్టను సుందరీకరణ చేసి ప్రజలకు ఆహ్లాదకర వాతావరణ కల్పించేందుకు అధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. కుమ్మరి కుంట చెరువు కట్టపై రహదారిని విస్తరించి అభివృద్ధి చేసేలా చర్యలు చేపడతామని వివరించారు. ఆ చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు పూడికతీయుట విషయంలోనూ చర్చించనున్నట్లు పేర్కొన్నారు.తాను చిన్నప్పుడు ఆడుకున్న సాహెబ్ నగర్ సమీపంలోని పంజాగుట్ట ప్రాంతాన్ని మధుయాష్కీ సందర్శించారు.తన స్నేహితులతో కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా చిల్లా మౌలాలి ఆషూఖానాలో ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్న గోని రవీందర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కళ్లెం నరసింహారెడ్డి,పిడుగు సుభాష్, పిడుగు శ్రీనివాస్,నీరిడు సహదేవ్,ఆకిటి బాల్ రాజ్, దాసరి మోని శ్రీనివాస్,లింగం సందీప్, నాయకుడు దాము మహేందర్ యాదవ్, సల్మాన్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్రలో నిలిచిపోయేలా బాదేపల్లి హైస్కూల్

# శతాబ్ది సంబరాలు చేసుకుందాం

**శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి**





జడ్చర్ల : జూన్ 12 (ప్రజా జ్యోతి) బాదేపల్లి బాలుర జెడ్పీహైస్కూల్ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా చేసుకుందామని స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. హైస్కూల్ 100 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైస్కూల్ 100ఏళ్లు పూర్తయిన సందర్భంగా పూర్వ, ప్రస్తుత విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కో ఆర్డినేషన్ కమిటీ తేది నిర్ణయిస్తే మూడురోజుల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ తో పాటు మంత్రులను ఆహ్వానించే బాధ్యత తనదేనన్నారు. మూడు రోజుల సంబరాలు మునుపెన్నడు ఎక్కడ జరగని విధంగా చేసుకుందామని, అందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. అయితే శతాబ్ది వేడుకలు విడిదికి హైదరాబాద్ వచ్చే రాష్ట్రపతిని ఆహ్వానించి అదే సమయంలో వేడుకలు జరుపుకుందామని కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు తెలియజేస్తున్నారని, అందుకోసం ముఖ్యంత్రి ద్వారా ప్రయత్నిద్దామన్నారు. త్వరలోనే కో ఆర్డినేషన్ కమిటీని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్తానని ప్రకటించారు. అయితే మహబూబ్ నగర్ ఎంపి డీకే అరుణను సైతం కలుసుకుని రాష్ట్రపతిని ఆహ్వానిద్దామన్నారు. విద్యారంగ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని, శతాబ్ది ఉత్సవాల వేళ పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా శతాబ్ది సంబరాలు ప్రారంభిస్తు ఆయన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు బి.రవిశంకర్, వి. కృష్ణ, రమణాచార్యులు, ఇబ్రహీం, వెంకటేశ్, పెద్దిబాబు, పరమటయ్య, శ్రీహరి, సంతోష్ చారి, బాబర్లతోపాటు పట్టణ ప్రముఖులు బి.శివకుమార్, కె. లక్ష్మయ్య, యాదయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఎంఈఓ మంజులాదేవి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## తలారి శ్రీనివాస్ కు అంబేద్కర్ రత్న అవార్డు కైవసం



మొయినాబాద్:జూన్ 12 (ప్రజా జ్యోతి ) మండలంలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ కు రాజ్యంగా నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దళిత రత్న అవార్డు లభించింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అందుకు ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని తెలంగాణ అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరువు రాంచందర్ పిలుపునిచ్చారు. నగరం లోని ఖైతరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర మాలల సమితి అధ్వర్యంలో హైదరాబాద్లోని గ్రేటర్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆలిం డియా రైట్ ప్రొడక్షన్ అద్యక్షులు రాజు వస్తాద్, టీఎంఎస్ రాష్ట్ర అద్యక్షులు బరిగెల వెంకటస్వామి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ చెరువు రాంచందర్ అధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. వీరి అధ్యక్షుల సమావేశంలో జిల్లాలోని డివిజన్లతో కార్యవర్గ సమావేశం వారి అధ్యఅధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస కు తెలంగాణ దళిత రత్న అవార్డును వారు అందచేశారు. ఈ సందర్భంగా వక్తలు అందరూ పాల్గొని మాట్లాడుతూ అందరూ ఐక్యంగా ఉండి రాజ్యాధికారం వైపు ప్రయాణం చాలని సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి మన హక్కులను కాపాడుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అద్యక్షులు బిట్ల శ్రీనివాస్ రాజు, ఉపాద్యక్షులు మన్నెం వీరస్వామి, గ్రేటర్ అద్యక్షులు మల్లేష్, సంఘం సభ్యులు చామంతుల స్వామి, నాగటి వెంకటేష్, ప్రసాద్, సుమన్, నరేష్ యాదవ్, గజ్జల ఆనంద్ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలను సీజ్ చేయాలి**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్**



రాజేంద్రనగర్, జూన్ 12 (ప్రజా జ్యోతి) విద్యను వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని అనుమతి లేకుండా నడిపిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం శంషాబాద్ మండలం ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య అనేది సమాజ ఆధారస్తంభం, మానవ జీవనంలో పురోగతికి మూలం. అయితే, నీటిమీద నడిచే నీటి బుడగలా, కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, దాని పవిత్రతను కాలుష్యం చేస్తున్నాయి. ఈ రోజుల్లో అనేక పాఠశాలలు, ముఖ్యంగా ప్రైవేట్ విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయి. ఇటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు.విద్యా వ్యాపారీకరణ అధిక ఫీజులు చాలా ప్రైవేట్ స్కూల్స్ అనవసరమైన ఫీజుల పేరుతో తల్లిదండ్రులను భారం మోపుతున్నాయని అన్నారు. ట్యూషన్ ఫీజు, రవాణా ఫీజు, యూనిఫాం,

పుస్తకాలు, స్పోర్ట్స్, ఈవెంట్ లు లాంటి పేర్లతో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. యూనిఫార్మ్స్, పుస్తకాలు అమ్మే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి లేని ఎడల పెద్దఎత్తున జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాల దిశగా ఆయు కుమార్, సాక్షి చౌన్‌కర్



హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) : హుస్సేన్‌సాగర్ లేక్‌లో జరుగుతున్న మాన్‌సూన్ రెగట్టా చాంపియన్‌షిప్ గ్రీన్ ఫ్లీట్ విభాగంలో ఆయు కుమార్, సాక్షి చౌన్‌కర్ దూసుకెళు తున్నారు. తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ దత్తత తీసుకున్న హర్యానాకు చెందిన ఈ ఇద్దరు సెయిలర్లు స్వర్ణ పతకాలను దాదాపు ఖాయం చేసుకున్నారు. ఆయు కుమార్ బాలుర విభాగంలో అగ్రస్థానంలో నిలవగా, బాలికల విభాగంలో సాక్షి మొదటి స్థానంలో ఉంది. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో ప్రిన్సిపల్ రేస్ ఆఫీసర్ చతుర్వేది గురువారం ఉదయం సెషన్‌లో అతి కష్టం మీద ఒక్కో రేసును మాత్రమే నిర్వహించగలిగారు. అయితే, ఈ రేసు తర్వాత ఒక్కసారిగా నిరసనలు రావడంతో అండర్-19 29 ఇఆర్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న తంగి, దివాకర్‌లపై జ్యూరీ అనర్హత వేటు వేసింది. మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో తనుజ-శ్రవణ్ జోడీ తమ విజయపరంపరను కొనసాగించింది. బాలికల విభాగంలో జరిగిన ఏకైక రేసులో ఆలియా సబ్రీన్, అండర్-18 లేజర్ విభాగంలో శరణ్య యాదవ్ విజయం సాధించి అగ్రస్థానంలో నిలిచారు. సాయంత్రం పోటీలు పూర్తిగా రద్దయ్యాయి.

## బస్ చార్జీల నిర్ణయాన్ని పెంపును వెనక్కి తీసుకోవాలి

**బాకారం గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంతం నాగేశ్వర్ రెడ్డి**



మొయినాబాద్ :జూన్ 12(ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం బస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బాకారం గ్రామం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంతం నాగేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బస్ చార్జీల పెంపు తో సామాన్య ప్రజలపై విద్యార్థులపై భారం పెరుగుతుందని అన్నారు. బస్ చార్జీల పెంపుతో పేద విద్యార్థులు చదువుకు దూరం అవుతారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం, ఇంటర్ విద్యార్థులకు 25000, డిగ్రీ విద్యార్థులకు 50,000, పీజీ కంప్లీట్ చేసిన విద్యార్థులకు లక్ష యాభై వేలు విద్యార్థులకు స్కూటీలు అందజేస్తామన్న హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ బస్ చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొంతం నాగేశ్వర్ రెడ్డి దీమ వ్యక్తం చేశారు

## ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**బడిబాటలో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే**





**చేవెళ్ల జూన్12(ప్రజా జ్యోతి):** విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో ఎమ్మెల్యే చొరవతో అమెజాన్ వారి సహకారంతో నూతనంగా నిర్మించిన మౌలిక వసతులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు ఏకాగ్రతతో చదివి మంచి మార్గంలో నడుస్తూ... ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు.

అనంతరం బడి -బాట కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే చేవెళ్ల పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థులకు యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలి

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**



**చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి):** అనుమతులు లేకుండా నడిపిస్తున్న త్రిపుర రిసార్ట్ సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ ను సీజ్ చేయాలని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి రెవెన్యూ పరిధిలో అనుమతి లేకుండా నడిపిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న త్రిపుర రిసార్ట్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలని ఆర్డీవో మేడం గారికి విజ్ఞప్తి చేశామన్నారు. ఈర్లపల్లి 111 జీవో పరిధిలోకి వస్తుందని అక్కడరిసార్టకు ఎలాంటి అనుమతి ప్రభుత్వం ఇవ్వలేదు. అనుమతి లేకుండా నడుస్తున్న త్రిపుర రిసార్ట్ అధికారులు ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. వెంటనే త్రిపుర రిసార్ట్ను సీజ్ చేయాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమ్ సభ్యుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు ఉప్పరి చంద్రశేఖర్ ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి చందు తదితరులు పాల్గొన్నారు

## ఎస్.సి.,ఎస్.టి.లకు న్యాయం చేసేందుకే

# రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు తెగల కమిషన్

**ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ, పెండింగ్ కేసులు, భూ సమస్యలు నెలలోగా పరిష్కరించాలి**

**ఎస్ సి, ఎస్ టి వారికి అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ లలో అవకాశం కల్పించాలి**

**ప్రతి నెల చివరి రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలి**

**ఎస్.ఐ,తహశీల్దార్, అధికారులు, దళిత సంఘాల నాయకులు హాజరు కావాలి**

**పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్.సి.,ఎస్.టి. ల చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు,మూడ నమ్మకాల పై అవగాహన కలిగించాలి**

**ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు**

**ఎస్.సి.,ఎస్.టి. ల సంక్షేమ కార్యక్రమాల అమలు లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు**

**ఎస్.సి.,ఎస్.టి ల భూములు ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు**

**తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**





**మహబూబ్ నగర్ జూన్ 12 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )** జిల్లాలో ఎస్ సి,ఎస్ టి అట్రాసిటీ భాదితులకి సత్వర న్యాయం జరిగేలా చూడాలని, ఎస్.సి., ఎస్.టి.అట్రాసిటీ పెండింగ్ కేసులు జులై 12 లోగా పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ సి, ఎస్ టి అత్యాచార కేసులు,భూ సమస్యలు, వివిధ శాఖల ద్వారా ఎస్.సి., ఎస్. టి లకుసంక్షేమ పథకాల అమలు పై తెలంగాణ రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మి నారాయణ లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన భూ సమస్యలు కూడా నెల రోజుల్లోగా జూలై 12 నాటికి భూ భారతి నూతన చట్టం ద్వారా పరిష్కారం చేయాలని సూచించారు ధరణి ద్వారా పరిష్కారం కాని వాటిని భూ భారతి నూతన చట్టం ద్వారా ఎస్.సి.లు ,ఎస్.టి. ల భూ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ ద్వారా నమోదు అయిన ఎస్.సి., ఎస్ టి కేసులు గురించి ఎస్.పి.డి.జానకి వివరించారు. ఈ సంవత్సరం 26 కేసులు నమోదు కాగా 6 ఛార్జ్ షీట్ చేసినట్లు, 20 కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం 78 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 2014 సంవత్సరం నుండి 2023 వరకు 530 కేసులకు గాను 90 కేసులు ఛార్జిషీట్ వేయలేదు కారణాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని కోర్ట్ లో పెండింగ్, కుల ధృవీకరణ పత్రాల వలన పెండింగ్ ఉన్నట్టు తెలిపారు. కుల ధృవీకరణ సర్టిఫికెట్ పెండింగ్ ఉంటే ఎస్.సి.అభివృద్ధి అధికారి అటువంటి కేసులకు సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా ధృవీకరణ సర్టిఫికెట్ లు జారీ చేయాలని అన్నారు. 2023-24 సంవత్సరం 27 అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు పరిహారం చెల్లించినట్లు అధికారులు వివరించారు ఈ సంవత్సరం 71 మందికి 78 లక్షలు పరిహారం చెల్లింపు కు నిధులు రావలసి ఉందని తెలిపారు.సంబంధిత శాఖ రాష్ట్ర అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తో మాట్లాడి నిధులు విడుదల చేస్తానని చైర్మన్ తెలిపారు. అంబేద్కర్ విదేశీ విద్యా నిధి కింద గత సంవత్సరం ఒక అమ్మాయికి 20 లక్షలు విదేశాల్లో చదువు కునేందుకు మంజూరు చేసినట్లు ఎస్.సి.అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లాలో ఎస్.సి.ఎస్.టి జనాభా ఎక్కువ గా ఉందని, సుమారు 23 శాతం ఉన్నారని, ఎక్కువ సంఖ్యలో వారికి లబ్ధి జరిగేలా చూడాలని అన్నారు. ప్రతినెల చివరి రోజున ఖచ్చితంగా పౌర హక్కుల దినోత్సవం జరిగేలా చూడాలని, హెడ్ కానిస్టేబుల్ ఆర్ ఐ ల ద్వారా నిర్వహిస్తున్నారని అలా చేయకుండా తహసీల్దార్, ఎస్ ఐ లు పౌరహక్కుల దినోత్సవం కి హాజరు అయి ప్రజలకి చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. అధికారులతో పాటు దళిత సంఘాలను పిలవాలని అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సంవత్సరం కార్యాచరణ సిద్ధం చేయాలని, కమిషన్ సభ్యులకు కూడా సమాచారం ఇస్తే చైర్మన్,లేదా సభ్యులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఎస్. సి., ఎస్.టి.లకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పథకాల్లో వారి వాటా గురించి అవగాహన కలిగించాలని అన్నారు. ప్రతి మూడు నెలల కొకసారి ఎస్.సి.,ఎస్. టి అట్రాసిటీస్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిపి సమీక్షించాలని అన్నారు. ఎస్.సి.,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టించ వద్దని తెలిపారు. ఆర్%బి., పంచాయతీ రాజ్ కాంట్రాక్టర్ లకు ఇచ్చే పనుల్లో ఎస్. సి., ఎస్. టి లకు వారి స్థోమత ను బట్టి చిన్న చిన్న పనులు కేటాయించాలని చైర్మన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్.సి., గురుకులాలు, ఎస్.టి.గురుకులాలు సంఖ్య,విద్యార్థుల సంఖ్య, పక్కా భవనాలు ఉన్నాయి, అద్దెకు ఉన్నవి నిర్మాణం లో ఉన్న వాటి గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఎస్.సి. గురుకుల పాఠశాలల్లో 99 శాతం, ఎస్.టి.గురుకుల పాఠశాలల్లో 98.04 శాతం పదవ తరగతి పరీక్షల్లో ఫలితాలు రావడం పట్ల ఆయన అభినందించారు.

మోడల్ స్కూల్ ల్లో 92 శాతం, కె.జి.బి.వి లో 89 శాతం పదవ తరగతి పరీక్షలలో ఫలితాలు సాధించినట్టు జిల్లా విద్యాశాఖ అధికారి వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా వర్షాకాలం లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని డి.పి. ఓ ను ఆదేశించారు. సఫాయి కార్మికులకు వనపర్తి జిల్లాలో అమలు చేసిన విధంగా వారి నుండి కొంత వాటా తీసుకుని ఇన్స్యూరెన్స్ అమలుచేయాలని డి.పి. ఓ కు చైర్మన్ సూచించారు. గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఈ.జి.ఎస్.ద్వారా నిర్మిస్తున్న జి.పి., అంగన్ వాడి భవనాలు ఎక్కువ సంఖ్యలో మంజూరు తీసుకుని నిర్మించాలని చైర్మన్ సూచించారు

వ్యవసాయ శాఖ ద్వారా నకిలీ విత్తనాలు బెడద అరికట్టాలని, వ్యవసాయ, పోలీస్ అధికారులు తనిఖీ లు నిర్వహించాలని ఆయన తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాలు స్టాక్ కొరత లేకుండా చూడాలని అన్నారు. ఎస్ సి, ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు పక్క దారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పి యమ్ అజయ్ పథకం కింద లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేసి వారి బోర్లు ద్వారా భూములకి సాగునీటి వసతి ఏర్పాటు చేయాలని, ఎస్ సి, ఎస్ టి వారికి ఎంప్లాయ్ మెంట్ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ లలో అవకాశం కల్పించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి నికి సూచించారు.

విద్యుత్ శాఖ ద్వారా ఎస్.సి., ఎస్.టి లకు గృహ, వ్యవసాయ కనెక్షన్ లు అత్యంత ప్రాధాన్యత నిచ్చి యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలని ఎస్.పి.డి. సి.ఎల్ ఎస్. ఈ ని ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ 400 సంవత్సరాల నుండి ఎస్.సి., ఎస్.టి.లు అణచి వేయబడ్డారని, అసమానతలు లేని సమానత్వ తెలంగాణ నిర్మాణం జరగాలని అన్నారు. కమిషన్ 33 జలాల్లో గురుకుల పాఠశాలలు,బాసర ఐ.ఐ.ఐ. టి పర్యటించి సమస్యలు పరిష్కారం చేసినట్లు తెలిపారు.బాసర ఐ.ఐ.ఐ. టిలో విద్యార్థులు ధర్నా చేస్తే పర్యటించి ప్రభుత్వానికి విద్యార్థుల సమస్యల పై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు, ప్రభుత్వం వి.సి. ని, సిబ్బందిని మార్చినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే 1140 మంది విద్యార్థులు,ఉన్న అతి పెద్ద పాఠశాల ను సందర్శించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.నిన్నటి తో జూన్ 11 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 సంవత్సరం లోకి అడిగి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు.అంబేద్కర్ విద్యతో ప్రపంచాన్ని జయించ వచ్చని తెలిపారు.పాఠశాల ఎంతో మంది పేద విద్యార్థులకు విద్య నందిస్తుందని అన్నారు.దివంగతమాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం అన్నట్టు కలలు కనండి కలలు సాకారం చేసుకోవాలని అన్నారు.పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్,జిల్లా ఎస్. సి.అభివృద్ధి అధికారి సుదర్శన్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్దన్,ఎం. ఈ. ఓ మంజుల,తహశీల్దార్ నర్సింగ రావు, ఏ.ఏం. ఓ దుంకుడు శ్రీనివాస్,పాఠశాల హెచ్.ఎం.చంద్ర కళ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ కార్యక్రమంను పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి , జూన్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ క్రింద కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా మండలం సహహేదానగర్ గ్రామంలో నిర్వహించిన డిజిటల్ సర్వేనుజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు .రాష్ట్రములో రీసర్వే క్రింద ఐదు గ్రామాలలో రీసర్వే చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా వట్ప ల్లి మండలంలోని సహహేదానగర్ గ్రామంలో రీసర్వే కార్యక్రమం మొదలైంది. ఈ గ్రామానికి గ్రామపటం లేకపోవడం వల్ల గ్రామంలోని అన్ని భూములను పూర్తి స్థాయి లో మళ్లీ సర్వే చేయడం జరుగుతుంది. మొత్తం సర్వే నంబర్ల పరిధిలో 593.24 ఎకరాల విస్తీర్ణం రీసర్వే



చేస్తున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా భూములపై స్పష్టత, భూ వివాదాల నివారణ, భూ పౌర సేవల మెరుగుదల సాధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం

ఈ ప్రాజెక్టును ప్రారంభించిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడి సర్వేయర్ ఐనేష్, ఆర్డీవో పాండు, సర్వేయర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







## భూ సమస్యలున్న ప్రతి రైతు రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి , జూన్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , వట్టిపల్లి మండలం పోతుల బొగడ గ్రామంలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం లో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ కు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, జూన్ 20 వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాన్నారు,

గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు ఈ కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయని



తెలిపారసులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఈ సదస్సులు జరుగుతూ ఉన్నాయనీ,జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ గ్రామలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు, కలెక్టర్ వెంట ఆర్డీవో పాండు సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.





## జులై 6న శేరిలింగంపల్లి సిపిఐ నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలి

### పాలమాకుల జంగన్న

**శేరిలింగంపల్లి, జూన్ 12 (ప్రజాజ్యోతి):** సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యవర్గ శాఖ కార్యదర్శిల సమావేశం సిపిఐ మండల ఆఫీస్ ఇజ్జత్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జులై 6న జరగబోయే మండల మహాసభను విజయవంతం చేయాలని పార్టీ తీసుకునే భవిష్యత్తు కార్యక్రమాలను విజయవంతం




చేయాలని నాయకులు కార్యకర్తలు సమావేశం కావాలనివారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి టి రామకృష్ణ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చంద్ర యాదవ్, కూనా సుధాకర్, ఏఐటీయూసీ శ్రీరీ లింగంపల్లి మండల అధ్యక్షులు తుపాకుల రాములు, నాయకులు ఖాసీం, పరమేశ్, నారాయణ, తేజ,రాములు, కొండలు, చంద్రమ్మ తద్రతలు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి):** ఇటీవల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య గురువారం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయంలోకి రావాలి

### రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు యువతను గెలిపించాలి



**మొయినాబాద్: జూన్ 12 (ప్రజా జ్యోతి )** రాబోయే మున్సిపల్ ఎన్నికలలో యువత రాజకీయంలోకి రావాలి మున్సిపల్ ప్రజలు యువతను గెలిపించాలని, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్ నగర్ కి చెందిన బిజెపి పార్టీ 138 వ బూత్ అధ్యక్షులు శివకుమార్ నాయక్ తెలిపారు, గురువారం ఉదయం ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధి శివకుమార్ మాట్లాడుతూ ...బిజెపి కార్యకర్తలు పార్టీ బలోపేతనానికి కష్టపడి పనిచేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయకేతనం చెందుతుందని ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపుకు లక్ష్యంగా పనిచేయాలని కోర్ర శివకుమార్ నాయక్ అన్నారు,

## ఘనంగా జగద్గిరిగుట్ట సీఐ నరసింహ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన సాయి నగర్ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు




**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** జగద్గిరి గుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇన్స్పెక్టర్ నరసింహ కు శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరెన్నో ఉత్తమ పదవులను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, రఘు, శ్రీధర్, సంతోష్, ఉమేష్, ప్రవీణ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

సామ రంగారెడ్డి

హనుమాన్ ఆలయ నిర్మాణానికి 50 వేలు విరాళం అందజేత



చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని దేవుని ఎర్రవల్లి గ్రామ వాసి సామ రంగారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి 50 వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని, దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ... దాతల సహకారంతో గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్ గోపాల్ రెడ్డి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కరించుకోవాలి

చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య



చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఉన్నవారు పరిష్కరించుకోవాలని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని ఖానాపూర్, అంతారం గ్రామాలలో భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఖానాపూర్ గ్రామంలో 10, అంతారం గ్రామంలో 30 భూ సమస్యల ఫిర్యాదులు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాలలో భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి , జూన్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- నిరుపేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందనిజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుఅన్నారు. సంగారెడ్డి జిల్లా అందోల్ శాసన సభ నియోజకవర్గంలోని వట్పల్లి మండలంలో సహా హేదా నగర్ గ్రామ లబ్ధిదారులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు గురువారం కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు. వట్పల్లి





మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేశారు. అంతకుముందు ఆందోల్ మండలంలో నేరేడు కుంట, వాట్పల్లి మండలంలోని గట్టుపల్లి గ్రామాలలో నిర్వహించిన బడిబాట, అమ్మ మాట అంగన్వాడి బాట, కార్యక్రమాలను లాంచనంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మోడల్ ఇంటిని సందర్శింపజేసి, నిర్ణీత వ్యయంతో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పాండు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానితో జడ్చర్ల నేతలకు అనుబంధం

ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జడ్చర్ల నేతలు

జడ్చర్ల : జూన్ 12 (ప్రజా జ్యోతి) నేడు గుజరాత్ లోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మరణించారు. కాగా విజయ్ రూపానికి జడ్చర్ల నేతలతో అనుబంధం ఉంది. 2022 జులై లో హైదరాబాద్లో జరిగిన బిజెపి జాతీయ కార్యవర్గ సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన ఆయన రెండు రోజులపాటు జడ్చర్ల పట్టణంలో పర్యటించి పలువురు బిజెపి నేతలతో భేటీ అయ్యారు పలువురు బిజెపి కార్యకర్తల ఇండ్లలో భోజనం చేశారు అనంతరం జడ్చర్ల పట్టణంలోని స్వామినారాయణ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు ఈ క్రమంలోనే జడ్చర్ల పట్టణంలోని ఆర్ఎస్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు, జడ్చర్లలో సిరపడ్డ గుజరాతులతో ప్రత్యేకంగాసమావేశం అయ్యారు అప్పటి జడ్చర్ల మున్సిపల్ బిజెపి పార్టీ కౌన్సిలర్ అయిన కుమ్మరి రాజు ఇంట్లో ఆతిత్యని స్వీకరించి వారి సన్మానాన్ని పొందారు. బిజెపి నాయకురాలైన సాహితి రెడ్డి ఇంటిని సందర్శించి వారితో ఆప్యాయంగా మాట్లాడారు విజయ్ రూపాని విమాన ప్రమాదంలో మరణించారూ అనే వార్త విన్న జడ్చర్ల పట్టణవాసులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు విజయ్ రూపాని జడ్చర్ల పర్యటన సందర్భంగా ఆయనతో గడిపిన క్షణాలను వారు నెమరు వేసుకున్నారు విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.







## భూ సమస్యల పరిష్కారానికి భూభారతి గొప్ప అవకాశం

ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కే.ఎం. నారాయణ



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 12: మహమ్మదాబాద్: రైతులు తమ భూ సంబంధిత సమస్యలను భూభారతి చట్టంతో సులభంగా పరిష్కరించు కోవచ్చని మహమ్మదాబాద్ మండల తహసీల్దార్ విద్యాసాగర్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా మహమ్మ దాబాద్ మండలం నంచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు నిర్వహించిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో పాల్గొని ఈ సందర్భంగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కే.ఎం. నారాయణ మాట్లాడుతూ రైతులు ఎటువంటి రాజకీయ పార్టీకి కులానికి సంబంధం లేకుండా తమ భూ సమస్యల పరిష్కారానికి భూభారతి దరఖాస్తు చేసుకోవాలి అని ఆయన తెలిపారు. ధరణి పథకం అమలులో కొందరి భూములు సీలింగ్ భూములుగా నమోదై పట్టా భూములుగా గుర్తింపుకాకపోవడాన్ని ఆయన ప్రస్తావిస్తూ రెవెన్యూ శాఖ తగిన చర్యలు తీసుకోవాలని అని అన్నారు.

మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా మాట్లాడుతూ భూభారతి చట్టం రైతుల అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. మాజీ కో ఆప్షన్ నెంబర్ ఈసా బ్రావి మాట్లాడుతూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. సర్వే నెం. 663లోని ప్రభుత్వ భూములను దశాబ్దాలుగా పేద రైతులు దున్నుకుంటూ జీవిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు ఆ భూములపై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు. ఇక ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన భూముల విషయానికి వస్తే,తండ్రి మృతిచెంన పెద్ద కొడుకుపేరు మాత్రమే నమోదవుతుండడం మిగతా వారికి హక్కు కలగకపోవడం వంటి సమస్యలను అధికారులు పరిశీలించి పరిష్కరించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షపతి. డిప్యూటీ తహసీల్దార్ శేఖర్. ఆర్ఐ అహ్మద్. నంచర్ల క్లస్టర్ పరిధిలోని పంచాయతీల కార్యదర్శులు శ్యామ్. భార్గవి. అనురాధ. మణెమ్మ,రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్. రాకేష్. షాహిద్. బుడ్డయ్య. ప్రశాంత్.రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకము

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ,జూన్ 12 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** నేరడిగుంట అంగన్వాడి బాటలో పాల్గొన్న జిల్లా కలెక్టర్. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర మరువలేని వ ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందోల్ మండలం నేరడి గుంట గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రాంగణం లో నిర్వహించిన అమ్మ బాట అంగన్వాడి బాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నేడు బడిబాడితోపాటు అంగన్వాడి పాట ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాలు కీలకమని అన్నారు.

అంగన్వాడి సెంటర్ నుండి ఎంతో కీలకమైన సేవలు అందిస్తున్నారన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడి సెంటర్లలో మంచి క్వాలిటీ విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. ప్రీ స్కూల్ విద్యకు కిట్ ను అందిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లలకు ఆల్ఫాబెట్స్, పద్యాలు, రైమ్స్ మంచి బుద్ధులు చిన్న వయసు నుంచే నేర్పించడం జరుగుతుందని తెలిపారు. అందించిన కిట్స్ పుస్తకాల్లో ని కథలు బొమ్మలు ద్వారా మంచి విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందన్నారు. మా పాపకు కూడా అవే



పాఠాలుగా చదివి వినిపిస్తుంటానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలకు గర్భిణీ స్త్రీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్నామన్నారు. పోషక లోపం ఉన్న పిల్లలకు బాలామృతం ను రెగ్యులర్గా అందిస్తూ వారిని నార్మల్ పిల్లలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులు అంగన్వాడి సేవలను విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. వేలకు వేలు ఖర్చు చేసి దూరంగా ఉన్న పాఠశాలకు పంపిస్తున్నారని, తల్లిదండ్రులకు ఆర్థిక భారం తోపాటు మానసిక ఇబ్బందులు కూడా పడతారని తెలిపారు.కాబట్టి గ్రామంలో దగ్గరగా ఉన్న అంగన్వాడి సెంటర్లకు తమ పిల్లలను పంపించాలని తెలిపారు.

అంగన్వాడి సేవలు వినియోగించుకుంటే నాణ్యమైన ఆహారంతో





పాటు విద్యా బోధన అందుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సదుపాయాలు అందించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వం పూర్వ ప్రాథమిక పాఠశాలలు గా మార్చిందన్నారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలు బారింతలు చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎగ్ బిర్యానీ ప్రారంభోత్సవం, అక్షరాభ్యాసం, ప్రీ-స్కూల్ కిట్స్ పంపిణీ, అలాగే ప్రాథమిక పాఠశాలల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో వినియోగించే పాఠ్యపుస్తకాల ప్రదర్శన నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి, లలిత కుమారి , పిడి మెప్మా గీత, ఆర్డీవో పాండు, సీడీపీఓ, అంగన్వాడీ టీచర్లు, ఇతర మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సర్దార్ నగర్ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం

### ప్రైవేటు పాఠశాలల చదువు కన్న ప్రభుత్వ పాఠశాలలో చదువు నాన్యతతో కూడుకున్నది

### సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ స్వరూప నర్సింలు

### ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు

### చేవెళ్ల నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు పల్లాటి అశ్విని



**షాబాద్ జూన్ 12(ప్రజా జ్యోతి)** సర్దార్ నగర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బడి బాట కార్యక్రమం,ప్రైవేటు పాఠశాలలో విద్యను బోధించే గురువుల కన్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే గురువులు మిన్న,విద్యార్థులకు బట్టలు, పాఠ్య పుస్తకాలు, మరియు నోట్ బుక్కులు అందజేత,ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల యొక్క హెడ్మాస్టర్ సునీత గారు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సెక్రటరీ గారు, సిసి బాలరాజు,మాజీ వార్డు సభ్యులు నరసింహులు, అశోక్, మరియు అనురాధ తదితరులు పాల్గొన్నారు

## మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎంసి పల్లి కమిషనర్ పవన్ కుమార్



**శామీర్ పేట్, జూన్ 12,(ప్రజాజ్యోతి)** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని మూడుచింతల పల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ ఆకాంక్షించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారంమూడుచింతల పల్లి, ఉద్దెమర్రి పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకో వడానికి ప్రభుత్వం అన్నిరకాల వసతులు కల్పిస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్,బాల నరసింహ, నాయకులు నేమూరి విష్ణు గౌడ్, పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏటావాలి లక్ష్మణ్, పురపాలక సంఘం అధికారులు రాజేశ్వర్ రెడ్డి, దేవేందర్, మోహన్ సింగ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జోరందుకున్న ప్రగతి నగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రచారం

### ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అధ్యక్ష అభ్యర్థి మాచర్ల విష్ణు



**కూకట్ పల్లి, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రచారం జోరందుకున్నాయి. అధ్యక్ష బరిలో మాచర్ల విష్ణు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం మాచర్ల విష్ణు మాట్లాడుతూ గతంలో ఉన్న వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నో అవకతవకలు జరిగాయని ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరగలేదని విమర్శించారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అన్ని రంగాలలో అభివృద్ధి పరస్థానని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. మమ్మల్ని నమ్మి ఓటు వేస్తే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండ ప్రగతినగర్ వన్ అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈనెల 16న జరగనున్న వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో ఆవు దూడ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, రఘుగౌడ్, శంకర్ రావు, శ్రీనివాస్, బాలరాజు, వాణి, బ్రహ్మం, అనిత, తదితరులు పాల్గొన్నారు

# సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాల పంపిణీ

### ముడిమ్యాల పిఎసిఎస్ కార్యాలయంలో విత్తనాల పంపిణీ ప్రారంభించిన చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 12(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో 50 శాతం సబ్సిడీతో జీలుగ , జనుము విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ముడిమ్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సబ్సిడీపై విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయడం కోసం 50 శాతం సబ్సిడీపై జీలుగా, జనుము విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీలుగ 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.4,275 ఉండగా 50 శాతం సబ్సిడీపై రూ. 2,137 చెల్లించాలని తెలిపారు. జనుము 40 కిలోల బస్తా ధర రూ.5,020కు 50 శాతం సబ్సిడీపై రూ . 2,510కు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# యెన్కెపల్లి అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం

### 3 ఏళ్లు దాటిన పిల్లలను అంగనివాడిలో కేంద్రంలో చేర్పించాలి





**మొయినాబాద్: జూన్ 12 (ప్రజా జ్యోతి )** అంగన్ వాడి కేంద్రంలో పిల్లలను చేర్పించాలని అంగన్ వాడి టీచర్ అరుణ రెడ్డి కోరారు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి అంగన్ వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు, అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా అరుణ రెడ్డి మాట్లాడుతూ...అంగన్ వాడి కేంద్రంలో 3 ఏళ్ల దాటిన పిల్లలందరికి అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తామన్నారు, చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నరసింహ రాజు, రాములు ,పద్మ, మాజీ సర్పంచ్ చందన చంద్రయ్య, గ్రామంలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకం ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ

### ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



**కల్హేర్. 12. జూన్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలో నారాయణ ఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్. పట్లోళ్ల సంజీవ రెడ్డి బుధవారం కల్హేర్ మండలం లోని. పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ నిర్వహించి లబ్దిదారులకు అర్హత పత్రంలో అందజేయడం జరిగింది శాసనసభ్యులు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం బలహీన బడుగు వర్గాలకు ఇల్లు లేని బీద కుటుంబాలకు ఇంద్రమ్మ యొక్క కలను నిజం చేయడానికి కంకణ బద్ధులైన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని. వారికి అన్ని రకముల సకల సౌకర్యాలు కలిగేటట్టు ఉండే విధంగా ఇళ్ళ నమూనా ఉందని. కావున ఎవరి మాటలను నమ్మకుండా ఖచ్చితంగా నిర్మిస్తున్న ఇళ్లకు ప్రభుత్వ అధికారులు వచ్చి పరిశీలించి లబ్దిదారుల యొక్క బిల్లులను అందజేయడం జరుగుతుందని తెలిపారు . అలీఖాన్పల్లి. కృష్ణాపూరు. ఖానాపూర్ కె ఇంద్రనగర్ లో శాసనసభ్యులు డాక్టర్. సంజీవ్ రెడ్డి లబ్దిదారులకు వారి వారి గ్రామాల వద్దకు వెళ్లి భూమి పూజ నిర్వహించి అర్హత పత్రాన్ని అందాల





చేయడం జరిగింది ఎంపీడీవో రమేష్ బాబు. మరియు సిబ్బంది పాల్గొన్నారు . కాంగ్రెస్ నాయకులలో యువ నాయకుడు మల్లొడ్డి తుకారాం. అంతన్న గారి మల్లేశం. గైని దేవిదాస్.ఎర్ర రవి. సీనియర్ కాంగ్రెస్ నాయకులు



ఎన్నం నరసింహారెడ్డి . కేశగొండ. వీర్శెట్టి. మండలం లోని. కార్యకర్తలు. మాజీ సర్పంచ్ లు. ఎంపిటిసిలు. సొసైటీ చైర్మన్ లు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడ్డ యువకుడు రిమాండ్

**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 12** చోరీకి పాల్పడ్డ యువకుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్దుర్తి ఎస్సై రాజు గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈనెల 5న అరెగూడెం గ్రామానికి చెందిన హనుమద్రి లక్ష్మయ్య, ఇంటికి వేసిన తాళం పగులగొట్టి, ఇంట్లో చెక్క పెట్టెలో పెట్టిన రూ.90000లు దొంగలించినారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు . విచారణలో భాగంగా అదే గ్రామానికి చెందిన కుస్తీ కార్తీక్ (





23) పై అనుమానం రావడంతో అతని ఇంటి దగ్గర అదుపులోనికి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో దొంగలించిన సొత్తు లో ఖర్చు పెట్టుకోగ మిగిలిన రూ. 23000ల నగదును, ఒక సెల్ ఫోన్, మరియు దొంగతనానికి ఉపయోగించిన ఒక ఇనుప పైప్ ను స్వాదినం చేసుకొని, జుడీష్యల్ కస్టడీకీ తరలించినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందజేత ఎంఈఓ శ్రీనివాస్



**జహీరాబాద్, జూన్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండల జిర్లపల్లి గ్రామంలో జడ్. పి. హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థు లకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించడం జరిగింది. వేసవి సెలవులు ముగియడంతో బడిగంట మోగింది. నేటి నుంచి స్కూళ్లు రీ ఓపెన్ కానున్నాయి. ఈ నేపథ్యంలో ఝరాసంగం మండల విద్యాధికారి ఎంఈఓ శ్రీనివాస్ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలతో అవస్థలు పడకుండా పూర్తి



స్థాయిలో మౌలిక వసతులు కల్పించనున్నారు. ప్రభుత్వం అందించే యూనిఫామ్స్, టెక్స్ట్,నోట్బుక్స్ పంపిణీ చేశారు. స్కూల్స్ను రీ ఓపెనింగ్ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అందుకు అవసరమైన సదుపాయా లతో పాటు టీచర్ల సర్దుబాటు చేసినట్లు తెలుస్తోంది. జూన్ లో రీ ఓపెన్ చేసే స్కూల్స్లో విద్యార్థులను స్వాగతిస్తూ ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.అంతే కాకుండా ఓ పండుగ వాతావరణం తలపించేలా స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఇటీ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,రాజు, ఉపాధ్యాయులు, సి ఆర్ పి చిరంజీవి పాల్గొన్నారు.

# ఎంపీడీవో పుట్టినరోజు ఘనంగా జరుపుకున్న కార్యదర్శులు





**జహీరాబాద్, జూన్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ ఝరాసంగం మండల ఎంపీడీవో సుధాకర్ పుట్టిన రోజు వేడుకలను ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గురువారము ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శు మండల అధ్యక్షులు మరియు అధికారులు ఎంపీడీవో ను శాలువా పూల మాలలతో సన్మానించి వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. కేక్ తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను పూలమాలలు అందజేశారు. అనంతరం, అభిమానులకు, మండల ప్రజలు ఆయా పార్టీల నాయకులు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎంపీడీవోను శుభాకాంక్షలు తెలియజేశారు.

# కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి




**విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు రావాలి**

**బడిఈడు పిల్లలందరూ పాఠశాల లోనే ఉండాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 12: విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలు సరిగా అర్థం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. పాఠశాల పునర్ ప్రారంభం రోజు బడిబాటలో భాగంగా గురువారం హవేలీ ఘనపూర్ ఘనపూర్ మండల పరిధిలోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ కూచన్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ అందజేశారు .

అనంతరం జిల్లా అదనపు కలెక్టరు నగేష్ మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సర




ప్రారంభం నాడు కూచన్ పల్లి ఉన్నత పాఠశాలకు రావడం చాలాఆనందకరంగా ఉందన్నారు. అలాగే గ్రామంలో బడి ఈడు పిల్లలందరూ కచ్చితంగా పాఠశాలలోనే ఉండాలని ఎవరైనా బడిఈడు పిల్లలు పాఠశాలకు రాకుండా ఉంటే వాళ్ళను గుర్తించి వాళ్లకు సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. అదే మాదిరిగా విద్యార్థులు 100% అటెండెన్స్ ఉండే విధంగా ప్రతిరోజు పాఠశాలకు రావాలని విద్యార్థులు ఉద్దేశించి అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సాయంత్రం వేళ ఉదయం వేళ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పాఠశాల ప్రారంభ నుండే ఉంచాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో అదే పాఠశాలలో చదువుతున్న తెలుగు ఉపాధ్యాయులు శశి కుమార్ కుమారుడు అమార్త్య ను మరియు ఇతర ప్రైవేట్ పాఠశాల చదువుతున్న మరి కొంతమంది విద్యార్థులను అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా అడ్మిషన్ పొందారు .ఈ కార్యక్రమంలో మెదక్ మండల విద్యాధికారి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధుమోహన్ పాఠశాలలో ఉన్న మౌలిక వసతుల గురించి కలెక్టర్ కి వివరించారు .తర్వాత మధుమోహన్ మాట్లాడుతూ మండలంలోని అత్యధిక విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న పాఠశాల కూచన్ పల్లి అని మరియు గత సంవత్సరం 10వ తరగతిలో వచ్చిన ఫలితాల గురించి అదనపు కలెక్టర్ కి వివరించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ , సుకన్య మేడం, పంతంగి శ్రీనివాస్ , ఎల్ మల్లారెడ్డి ,సందీప్ కృష్ణ, సంతోషి కుమారి , ఎల్లం , వినోద్ , కొండల్ రెడ్డి , రాజేందర్ రెడ్డి, రాజు, చక్రపాణి , శశి కుమార్ రెడ్డి, కృష్ణవేణి ,గంగమణి, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డి గూడ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం

**ప్రైవేట్ పాఠశాలల కన్న ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుంది**

**అప్పరెడ్డిగూడ మాజీ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్**



షాబాద్ జూన్12(ప్రజా జ్యోతి) ప్రైవేటు పాఠశాలలో చదివితే ర్యాంకులు మాత్రమే వస్తవి, ప్రభుత్వ పాఠశాలలో చదువుతే ర్యాంకులతో పాటు సమాజంలో ఉన్న త స్థానానికి వెళ్లాలో తెలుస్తుంది,ప్రైవేటు పాఠశాలలో విద్యను బోధించే గురువుల కన్నా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే గురువులు మిన్న.విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు అందజేతఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల యొక్క హెడ్మాస్టర్ రాజు నాయక్ మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు దశరథ్,మాజీ వార్డు సభ్యులు పుట్ట సురేష్ గారు,కుమ్మరి మల్లేష్ ,పోలేపల్లి కృష్ణయ్య ,రవి, అంగన్వాడీ టీచర్ మంజుల పాల్గొనడం తదితరులు పాల్గొన్నారు

## పూలతో విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు




హుస్నాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి): అంతకపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 2025-2026 విద్యా సంవత్సరానికి పూలతో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతం పలికారు. పాఠశాల పునః ప్రారంభం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పాఠ్యపుస్తకాలు, అభ్యసన పుస్తకాలు తోపాటు ప్రత్యేకంగా నోట్ బుక్స్ ఇవ్వడం శుభపరిణామం అని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై పాఠ్యాంశాల తోపాటు సహపాఠ్య కార్యక్రమాల్లో కూడా పిల్లలు ఉత్సాహంగా పాల్గొని శ్రద్ధతో అన్ని విషయాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. అంతకపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి రేణుక మాట్లాడుతూ విద్యార్థుల చదువు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని కొనసాగాలని దానికి అనుగుణంగా ఇప్పటినుండే శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. మమత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క చదువు కోసము ప్రభుత్వము అన్ని సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకునే దిశగా కూడా అవకాశాలు కల్పిస్తున్నారని చెప్పారు. అనంతరం పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రాజ్యలక్ష్మి, చారి, సౌందర్య విద్యార్థుల తల్లిదండ్రులు మౌనిక, రాధా, వనిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎడిటర్ పై కేసు ఎత్తివేయాలి

**అదనపు డీజిపి, ఐజీలకు టీయుడబ్ల్యూజే వినతి**

మొయినాబాద్: జూన్ 12( ప్రజా జ్యోతి )జోగులాంబ గద్వాల జిల్లా, పెద్దధన్వాడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ దుష్ప్రభావాలపై వరస కథనాలను ప్రచురించిన జనంసాక్షి పత్రిక ఎడిటర్ ఎం.ఎం.రహమాన్ పై రాజోలీ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. గురువారం నాడు టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం, అదనపు డీజిపి (శాంతి భద్రతలు) మహేష్ భగవత్, మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణలను కలిసి వినతి పత్రాలు అందించింది.ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, జనంసాక్షి పత్రిక ఎడిటర్ రహమాన్ గద్వాల జిల్లాకు చెందడంతో ఆ ప్రాంతంతో ఆయనకు అనుబంధం ఉందన్నారు.



ఈ నేపథ్యంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గత ఎనిమిది నెలలుగా ఆ ప్రాంత రైతులు చేస్తున్న పోరాటాల్ని జనంసాక్షి పత్రిక వరుస కథనాలు రాసిందని ఆయన తెలిపారు. పెద్దధన్వాడలో రైతులు ఆందోళన చేసిన రోజైన జూన్ 4న, రహమాన్ హైదరాబాద్‌లోనే ఉన్నాడని, ఆ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ పరీక్షా కేంద్రంలో హిస్టరీ సబ్జెక్టు పరీక్షను కూడా రాశాడని విరాహత్ పేర్కొంటూ.. హాల్ టిక్కెట్ ను సాక్ష్యంగా చూపించారు. అంతేకాకుండా గతంలో పెద్దధన్వాడలో జరిగిన ప్రత్యక్ష ఆందోళనలో ఏనాడూ రహమాన్ పాల్గొనలేదన్నారు. కేవలం అక్కడి రైతులు చేసిన ఆందోళనలను జనంసాక్షి పత్రిక నిత్యం కథనాలను ప్రచురించిందని, దీనిపై అక్కసు పెంచుకున్న ఫ్యాక్టరీ యాజమాన్యం, ఎడిటర్ రహమాన్‌ను ప్రధాన నిందితుల జాబితాలో చేర్చడం భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాంటిదిగా భావిస్తున్నామన్నారు. ఉద్దేశపూర్వకంగా ఫ్యాక్టరీ యాజమాన్యం ఏ2 నిందితుడిగా రహమాన్‌ను చేర్చడం విచారకరమన్నారు. జనంసాక్షి ఎడిటర్‌పై నమోదైన 30 సెక్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి విచారణ జరపకుండా జనంసాక్షి ఎడిటర్‌పై అక్రమంగా కేసులు నమోదు చేసిన రాజోలి ఎస్సై జగదీష్‌పై చర్యలు తీసుకోవాలని విరాహత్ అలీ డిమాండ్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాల రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాజేశ్వరి, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

## ఫిట్ నెస్ పరీక్షలు చేయించుకోలేని స్కూల్ బస్సులను సీజ్ చేస్తాం

**: ఎం. వి. ఐ. వెంకయ్య,జహీరాబాద్**



**కల్హే ర్. 12. జూన్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ చేయడం జరిగింది.

రోడ్డుపై ఫిట్ నెస్ చేయించుకోలేని బస్సులను సీజ్ చేయడం జరుగుతుంది మరియు నిబంధనలు పాటించని స్కూల్స్ పై చర్యలు తీసుకుంటాం.

ఇప్పటివరకు 80% స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు పూర్తి చేసుకున్నాయి.

మిగతా బస్సులు కూడ ఫిట్నెస్ చేయించుకోవాలని లేనిచో అట్టి బస్సులను సీజ్ చేయాల్సివస్తుంది. జైరాబాద్ పరిధిలోని అన్ని స్కూళ్లకు తెలియజేయడమ ప్రతి స్కూల్ కు చెందిన బస్సులకు కచ్చితమైన ఫిట్నెస్ ఉండాలని అలాగే పిల్లల భద్రతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండేటట్లు చూడగలరని తెలిపారు ఎం. వెంకటయ్య, ఎం వి ఐ., జహీరాబాద్.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రతి పౌర్ణమి నందు అభిషేకం, చండీ హెూమం

**ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్ రావు వెల్లడి**



**హుస్నాబాద్, జూన్ 12 ( ప్రజా జ్యోతి):**హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలి మంత్రి పొన్నం ప్రభాకర్ సూచనల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ, రాష్ట్రం సుబిక్షం కోరకు లోకకళ్యాణార్థం ప్రతినెల పౌర్ణమి నందు శ్రీ రేణుక ఎల్లమ్మ విశేష అభిషేకం, అమ్మవారికి చండీ హెూమం నిర్వహించాలని సంకల్పించడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హెూమం వలన విశేష కార్యసిద్ధి, సకల చరాచర జగత్తు సృష్టికి స్థితి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నదని ఆది తత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే శ్రీవిద్య లలితా పారాయణం చండీ పారాయణం అని రెండు రకాలుగా ఆధ్యాత్మికవేత్తలు సూచించడం జరిగినది అని తెలిపారు. పురాణాలలో కెల్లా మార్కండేయ పురాణంలో ఈ చండీ మహత్యాన్ని వర్ణించడం జరిగినదని విజయాలను వరించడంలో బ్రహ్మాది దేవతలు ఆమె వైభవాన్ని కీర్తించే శక్తివంతమైన మంత్రాల కదంబమే చండీ సప్తశతి వీరభద్రుడికి విశేషంగా పౌర్ణమి రోజు అభిషేకం గావించి అమ్మవారికి చండీ హెూమాన్ని నిర్వహించాలని సంకల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి, అమ్మవార్ల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# రైతుల కన్నీరు పరిశోధించ సైంటిస్ట్ లొచ్చారు

**ఉద్యాన విశ్వవిద్యాలయం పాతోలజీ శాస్త్రవేత్తలు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు.**

**1.50కోట్ల నష్టం.100ఎకరాల్లో సాగు. రెండు గ్రామాల్లో మోసపోయిన 60 మంది రైతులు.**



**చేవెళ్ల జూన్ 12 (ప్రజా జ్యోతి):** రైతు ఆరుగాలం శ్రమ, కాడి ఎద్దుల బండ్ల కష్టం, పంట పండించేందుకు పొలం పొతంచేసి ఎరువులేసి శ్రీమంతం చేసి అప్పులపాలయ్యారు. పంట ఎదగలేదు. మంచి దిగుబడి వస్తుందని చెప్పిన నర్సరీ యజమాని మాయ మాటలు నమ్మి నకిలీ మిర్చి నారుతో రెండు గ్రామాల్లో 60 మంది రైతులు 100ఎకరాల్లో సాగుచేసి నట్టేట మునిగారు. దీంతో అధికార యంత్రాంగం కదిలింది. ఆర్డీవో కలెక్టర్ ఫిర్యాదుల అనంతరం యంత్రాంగం కదిలింది. గురువారం సైంటిస్టులు ఆయా గ్రామాల్లో మిర్చి పంట పొలాలకు చేరుకొని పరిశోధన మొదలుపెట్టారు. చన్వల్లి, పామెన గ్రామాల్లో హైబ్రిడ్ 'మీనం' రకం సీడ్నష్టపోయిన బజ్జి మిర్చి పంటను శాస్త్రవేత్తలు, అధికారులు పరిశీలించారు. ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి "పాతోలజీ" శాస్త్రవేత్త వీర సురేష్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. సురేష్, చేవెళ్ల డివిజన్ ఏడీఏ సురేష్, మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్, డివిజన్ ఉద్యాన శాఖ అధికారి కీర్తి కృష్ణ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి.. శాంపిల్స్ సేకరించారు. కొన్ని మొక్కలు తీసుకెళ్తున్నామని, శాస్త్రీయమైన కారణాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు చన్వల్లి మాజీ సర్పంచ్ నర్సిములు, శ్రీకాంత్ రెడ్డి, కొంపల్లి వెంకట రెడ్డి, కుమ్మరి చింటు, మంగళి కృష్ణయ్య, సురిబాబు, కావలి రమేశ్, బాయికాడి నర్సింలు, చిరుమని జైపాల్ రెడ్డి, మనీశ్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డిని బర్తరఫ్ చేయాలి

**బీసీలకు సీఎం పదవిని కట్టబెట్టాలి**

**కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాలకు : బీసీలకు నామమాత్రపు మంత్రి పదవులా?**

**బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



**హైదరాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల నిజమైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డిని సీఎం పదవి నుంచి బర్తరఫ్ చేసి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేసి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామన్ని చెప్పి బీసీల ఓట్లు వేయించుకొని కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటించకుండా రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన మంత్రి పదవులు అగ్రవర్ణాలకు అప్పగించారన్నారు. రాష్ట్ర జనాభాల్లో సగానికి పైగా ఉన్న బీసీలకు మూడు మంత్రి పదవులు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందన్నారు. బీసీలకు ఇచ్చిన మూడు మంత్రి పదవులన్ని నామమాత్రంగానే ఉన్నాయన్నారు. కీలకమైన మంత్రి పదవులన్నీ అగ్రవర్ణాల చేతుల్లోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించకపోతే రాబోయే రోజుల్లో బీసీలు ఓటు హక్కు ద్వారా తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# అశోక్ లేలాండ్ వాకింగ్ చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం



**కోహెడ, జూన్ 12 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ గాండ్ల లక్ష్మయ్య రోడ్డుపై వాకింగ్ చేస్తుండగా అశోక్ లేలాండ్ వాహనం ఢీకొట్టిన ఘటనలో మృతిచెందారు. ఈ సంఘటన స్థానిక ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.ప్రతి రోజు మాదిరిగానే ఉదయం 5 గంటల సమయంలో లక్ష్మయ్య రాజీవ్ రహదారి వైపు వాకింగ్‌కి వెళ్లుతుండగా, శనిగరం రాజా వైన్స్ వద్ద వెనుక నుండి వేగంగా వచ్చిన అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం ( 459) అతన్ని ఢీకొట్టింది.వాహనాన్ని తాడు నరేష్ (తండ్రి లచ్చయ్య), దాచారం గ్రామం, బెజ్జంకి మండలానికి చెందిన వ్యక్తి నడిపిస్తున్నట్టు గుర్తించారు. సంఘటన జరిగిన వెంటనే తీవ్ర గాయాలపాలైన లక్ష్మయ్య రోడ్డుపై పడిపోయి తలకు తీవ్ర గాయం, కుడిచెవి నుండి రక్తస్రావం జరగడంతో, స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా వెంటనే సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, వైద్యులు అప్పటికే ఆయన మృతిచెందినట్టు నిర్ధారించారు.ఈ విషాదకర సంఘటనపై లక్ష్మయ్య భార్య అంజలి కోహెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపిన డ్రైవర్ నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గ్రామంలో ఆయన మృతి తీవ్ర విషాదాన్ని కలిగించింది.

## కేజీబీవి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్

# ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**హుస్నాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి)** హుస్నాబాద్ పట్టణంలోని కేజీబీవి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. వేసవి సెలవుల అనంతరం నేడు పాఠశాలలు పునః ప్రారంభం అవడంతో విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులను కంప్యూటర్ ల్యాబ్ మెళుకువలు ఉపయోగించుకొని విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి కంప్యూటర్ ల్యాబ్ ను కేజీబీవి పాఠశాలకు మంజూరు అయిందన్నారు. స్కూల్ కు పెయింట్ వేయించాలని కలెక్టర్ కు ఆదేశించారు. స్కూల్ లో



ఎలాంటి నియామకాలు అవసరమైన సిద్ధం అన్నారు.పిల్లలకు మంచి విద్య, నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.డైట్ కాస్మొటిక్ చార్జీలు పెంచడం పెంచాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఆర్డీవో రామ్మూర్తి, స్పెషల్ ఆఫీసర్ మమతా, టీచర్స్ సంధ్య, హేమలత, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలో పడకేసిన పారిశుధ్య పనులు

### వార్డులలో పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ లేదు

### బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

**హుస్నాబాద్, జూన్ 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని పలు వార్డులలో పారిశుద్ధ్యంపై పర్యవేక్షణ లేదని, పట్టణంలో పారిశుధ్య పనులు పడకేసిందని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని పలు వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోడ్రైనేజీలు రోజుల గడిచిన మురికి కాలువలు తీసే పరిస్థితి లేదని డ్రైనేజ్ లలో మురికి నీరు ఉండడంతో గడ్డలు కట్టి దోమలు



విపరీతంగా తయారు అవుతున్నాయన్నారు. డ్రైనేజ్ మీద గడ్డి పెరిగి కాలువలు కనపడే పరిస్థితి లేదన్నారు. రోడ్ల మీద చెత్త ఉంటే రోజులు గడిచిన తీసుక పోవడం లేదని వర్షానికి తడిచి వాసనతో రోడ్ల వెంట తిరిగే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. వార్డులలో మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయిందని మున్సిపల్ కమిషనర్ కేవలం ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలకే పరిమితం అవుతున్నారన్నారు.

వార్డులలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజ్ లను ఇష్టారాజ్యంగా నిర్మాణం చేస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. పట్టణంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న డ్రైనేజ్ కాలువలు ఎక్కడ కుడా వంకర లేకుండా నిర్మాణం లేదు అన్నారు. వార్డులలో వార్డు అధికారుల ఇంచార్జి లను నియమిస్తే వార్డులలో తిరుగడం లేదని అసలు వార్డు ఇంచార్జి అధికారులు నియమించినారా లేదా తెలుపాలన్నారు. వానకాల సీజన్ పట్టణంలో పారిశుద్ధం పట్టించుకోక పోతే ఎలా అని ప్రశ్నించారు. పారిశుద్ధ పనులను పట్టించుకొక పోతే ప్రజల పక్షాన పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్, ఇంద్రాల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కారం

### తాసిల్దార్ ఆంజనేయులు

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 12** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం మండల పరిధిలోని లింగంపల్లి, కంచనపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా రైతుల నుండి అభ్యర్థనలు స్వీకరించారు .ఈ సందర్భంగా తాసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ రెవెన్యూ ద్వారా భూ సమస్యలు పరిష్కరించబడతాయని ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం

చేసుకోవా లన్నారు స్వీకరించిన దరఖాస్తులన్నీ ఆన్లైన్లో అప్లోడ్ చేసి ప్రభుత్వ ఆదేశానుసారంగా




సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జహీర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు యూనిఫా పుస్తకాల పంపిణీ

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి






**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 12** విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటే భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలల పున: ప్రారంభం పురస్కరించుకొని మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల పాఠశాలలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి పాఠశాలలోని సరస్వతి తల్లి విగ్రహానికి మండల విద్యాధికారి బాలరాజ్, విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ లు అందజేసి విద్యార్థుల ఉద్దేశించి సుహాసిని రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, అన్ని పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. మొన్న జరిగిన పదవ తరగతి ఫలితాల్లో కౌడిపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాజీ ఎస్ఎంసి చైర్మన్ జగన్ ఇరు పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ

### కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు





**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్12** మండల పరిధి లోని ముట్రాజ్ పల్లి లింగంపల్లి కొట్టాల వెల్మకన్య రాయిలాపూర్ ధర్మసాగర్ తదితర గ్రామపంచాయతీలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా ఇందిర ఇండ్లను అర్హులకు ఎంపిక చేసి మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు అలాగే లబ్ధిదారులు ప్రొసీడింగులు తీసుకొని ఆనందం వ్యక్తపరిచారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్యులు తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల నాయకులకు, మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ లు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, పోచ గౌడ్, సాలె వెంకటేశం, కమిటీ సభ్యులు ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బందికి సన్మానం



**శివ్వంపేట ప్రజాజ్యోతి జూన్ 12:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గురువారం నాడు నిర్వహించిన భూభారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సిబ్బందిని మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి,యువ నాయకులు మురళి గౌడ్,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా భూభారతి సదస్సు వల్ల రైతులందరికీ మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.పిల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు అవసరమయ్యే రెవిన్యూ పరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు,దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ షఫీ యుద్దీన్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పూర్తి న్యాయం న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు స్థానిక నాయకులు పెద్దపులి సతీష్,పిల్లి మధు,బాసంపల్లి నర్సింలు,కొత్తపల్లి నాగేష్,జింక మల్లేష్,పెద్దపులి శంకర్,రైతులు,స్థానికులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ లో అమ్మ మాట

### అంగన్వాడీ బాట కార్యక్రమం



**సిర్గాపూర్ జూన్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో గురువారం బడి-బాట కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజార్ సుజాత ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందర్నీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లి దండ్రులను కోరారు. ఇందులో భాగంగా 5 సంవత్సరాల లోపు పిల్లలకి, బాలింతలకు, తల్లులకు సైతం ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మస్రత్, పార్వతి, పుష్పలత, సావిత్రి, యశోద, ఎలవ్వ, అనూషమ్మ, అంగన్వాడీ హెల్పర్స్, పిల్లలు, బాలింతలు, తల్లలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

### విద్యార్థుల ప్రవేశాలపై అవగాహన కార్యక్రమాలు

### పాఠశాల ప్రధానోపాధ్యా యుడు బాబ్యా నాయక్




**తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:-** ప్రభుత్వపాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యుతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, ఏడాదికి రెండు జతల దుస్తులు అందజేయడం జరుగుతుందని మల్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ గుర్తు చేశారు. గురువారం రోజు ఎంపీపీస్ మల్కపూర్ పాఠశాల యందు బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా వచ్చిన పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు రెండు జతల దుస్తుల పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబ్య నాయక్ మాట్లాడుతూ బడి ఈడు ఉన్న పిల్లలందరినీ కూడ ఇకనుండి రోజు బడికి పంపించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన పిల్లలలో ఐదు సంవత్సరాలు నిండిన చిన్నారులను ఒకటో తరగతిలో ప్రవేశం పొందే విధంగా స్థానిక అంగన్వాడి టీచర్ల సహకారంతో విద్యార్థుల ఇంటి దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఇదివరకే ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా అనేక మౌలిక సదుపాయాల తో పాటు ఉచితంగా లభించే పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు రెండు చదల దుస్తులతోపాటు మధ్యాహ్నం భోజనం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పమన్నారు. అంతేకాకుండా బాల బాలికలకు వేరువేరుగా మూత్రశాలల సౌర్యం కూడా కల్పించామన్నారు. ప్రతి విద్యార్థి పైన ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నాణ్యమైన విద్య బోధనను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహా ఉపాధ్యాయులు జ్యోతి, అంజమ్మ, పరమేశ్వరి, చంద్రకాంత్ ,యూసుఫ్ ,భరత్ కుమార్, రవికుమార్ , గంగాధర్, స్థానిక అంగన్వాడీ టీచర్లు తుల్జమ్మ,వసంత,ఆశమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## మన ఊరు బడిని మనమే కాపాడుకోవాలి

### - జిల్లా విద్యాధికారి రాధా కిషన్





**టేక్మాల్ జూన్ 12(ప్రజాజ్యోతి ప్రతినిధి):** మండల పరిధిలోని బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పున:ప్రారంభమవుతున్న పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊరు పాఠశాలను మనమే కాపాడుకోవాలి ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి ప్రైవేట్ బడలకు దీటుగా ప్రభుత్వ బడులు నడుస్తున్నాయి అని అన్నారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాన్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు.కాబట్టి తల్లిదండ్రులు , గ్రామ పెద్దలు ఆలోచించి ప్రభుత్వ బడిలో పిల్లల్ని చేర్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. పదవ తరగతిలో 534 మార్కులు సాధించిన సిందుజ ను డీఈవో శాలువాతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం,స్కూల్ ఛైర్మెన్ డీఈఓ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుజాత, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొటంగారి యాదమ్మ, పంచాయతీ సెక్రటరీ మౌనిక, ఉపాధ్యాయులు కృష్ణ ,అశోక్, సాజిద్ పాష, దశరథ్ ,లత, నాగరాణి ,మౌలానా ,అశోక్ అంగన్వాడి టీచర్లు లక్ష్మి, దీపిక గ్రామ పెద్దలు తలారి రాందాస్, ఘటంగారీ ఈశ్వరప్ప ,కలాలి రాజు గౌడ్, ముద్దపురం నాగప్ప, కంకర చెన్నయ్య, కంకర డాకేష్ , కలాలి సందీప్ , కంకర భూషణం, అందోల్ శ్రీనివాస్,మంగలి బుచ్చయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసారంలో ఎమ్మార్వో ఎంపీడీవో చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య -ఎంపీడీవో విజయలక్ష్మి

### పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించండి-ఎమ్మార్వో రవీందర్





**మోమిన్ పేట్ జూన్ 12 (ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కేసారం గ్రామంలో బుధవారం నాడు స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఎంపీడీవో విజయలక్ష్మి లు ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పిల్లలకు పాఠ్యపుస్తకాలు మరియు నోటు పుస్తకాలు అలాగే యూనిఫామ్ ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన నాణ్యమైన ఉపాధ్యాయులు ఉంటారు కాబట్టి వారి చేతనే మీ పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది కాబట్టి పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలకు పంపి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని వారు తల్లిదండ్రులకు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని వారు ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి ఎమ్మార్వో రవీందర్ ఎంఈఓ మల్లేశంపంచాయతీ సెక్రెటరీ రవి, అంగన్వాడి టీచర్ నిర్మల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పూలమ్మ భాగ్యలక్ష్మి, ఆశ కార్యకర్తలు శ్యామల లక్ష్మి, గ్రామ పెద్దలు చంద్రయ్య అనంతయ్య ఆనందం మహిపాల్ నాయక్ అలీ మరియు పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ మేఘమాల పరమేశ్వర్ మల్లమాంబ నారాయణ జర్నలిస్టు మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాల ఘరానా దొంగ అరెస్టు

**15 ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**పలు జిల్లాలలో కేసులు నమోదు**

**నిందితుడిని రిమాండ్ కు తరలించిన పోలీసులు**

**వివరాలు వెల్లడించిన పట్టణ సిఐ సంతోష్ కుమార్**



**తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:-** ద్విచక్ర వాహనాల అంతర్ జిల్లాల ఘరానా దొంగను తాండూర్ పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టు కున్నారు. పట్టణ సీఐ సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లాల మోటార్ సైకల్ దొంగను అరెస్టు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇట్టి విషయాన్ని జిల్లా ఎస్పీ నారాయ ణరెడ్డి తో పాటు తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డికి సమాచారాన్ని అందించినట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ చెప్పారు. వివరాల్లోకి వెళితే యాలాల మండలం కమల్ పూర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీకాంత్ తండ్రి మురళి, వయస్సు 24 సంవత్సరాలు కులం ముదిరాజ్, వృత్తి ఆటో డ్రైవరు అయితే గురువారం నాడు ఉదయం 9 గంటల సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక విలియం మూన్ చౌరస్తా వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తుండగా హైదరాబాద్ రోడ్డు మార్గం నుండి ఒక వ్యక్తిని ఆపి బైక్ కు సంబంధించిన డాక్యుమెంట్స్ అట్టి వ్యక్తి వివరాలను అడిగే క్రమంలో బైక్ ని వదిలి పారిపో తుండగా వెంటాడి పట్టుకున్న పోలీసులు తాండూర్ పట్టణ పోలీసు స్టేషన్ కి తీసుకొని వచ్చి విచారిం చగా అసలు విషయం వెలుగులోకి వచ్చిందని సిఐ చెప్పారు. హైదరా బాద్ నగరం లోని వివిద ప్రాంతాలలో మొత్తం 15 మోటార్ సైకిళ్ళ ను అపహరించుకొని అందులోని 10-మోటార్ సైకళ్ళను తాండూర్ మండలం బిజ్వార్ గ్రామస్తులకు విక్రయించినట్లు చెప్పారు.మరో 4-మోటార్ సైకళ్ళ ను తర్వాత అమ్ముకోవడానికి తన ఇంటివద్ద దాచి ఉంచినట్లు గుర్తించమన్నారు. అందులోని 1-మోటార్ సైకల్ ను వాడుకోవడానికి ఉపయోగిస్తున్నట్లు గుర్తించమన్నారు. దొంగిలించిన మోటార్ సైకిల్ లలో 5 మోటార్ సైకిళ్ళకు సంబందించి తాండూర్ పోలీస్ స్టేషన్ నందు ఒక కేసు నమోదు కాగా సైబరాబాద్ పోలీసు కమిషనరేటు పరిదిలోని అల్లాపుర్, చందానగర్ పోలీసు స్టేషన్ల లో 4 కేసులు నమోదు




అయినట్లు గుర్తించమన్నారు. గతంలో కూడా ఇట్టి నేరస్తుడు యాలాల, కూకట్పల్లి , మియాపూర్, సనత్ నగర్, బంజా రాహిల్స్, బాచుపల్లి, చందానగర్, మాదాపూర్ పోలిసే స్టేషన్ లలో సుమారు 20 కేసులలో జైలుకు వెళ్ళిరావడం జరిగిందని చెప్పారు. ఇట్టి నేరస్తుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని చెప్పారు. స్వాధీనం చేసుకున్న 15-మోటార్ సైకళ్ల విలువ అందజ రూ . 7లక్షల,50వేల వరకు ఉంటుందని సీఐ వివరించారు. ఇట్టి కార్యక్ర మంలో సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ సజీద్, క్రైమ్ పోలీసులలో హెడ్ కానిస్టేబుళ్లు అంజాద్ , శివకుమార్, కానిస్టేబుళ్లు సాయప్ప ,షబీల్ అహ్మద్ ల పోలీస్ అధికారులు అభినందించినట్లు చెప్పారు.

### సిర్గాపూర్‌లో సోషల్ ఆడిట్ పై
## కొనసాగిన ప్రజా వేదిక



**సిర్గాపూర్ జూన్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఈజీఎస్ పనులపై ప్రజావేదిక కార్యక్రమం కొనసాగింది. అడిషనల్ పీడీ బాలరాజ్, రాజు, ఎంపీడీఓ మల్సూర్ నాయక్ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ పై చర్చించారు. గత వారం మండలంలోని 27 జీపీల్లో గత ఏడాది ఏప్రిల్ నుంచి జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో జరిగిన సోషల్ ఆడిట్ నివేదికలపై జీపీల వారీగా సమీక్ష జరుగుతోందని, ఈజీఎస్ పనుల్లో అక్రమాలు జరిగితే చర్యలు తీసుకుంటామని అడిషనల్ పీడీ బాలరాజు హెచ్చరించారు. ఈజీఎస్ పనుల్లో అక్రమాలు, లోపాలను తనిఖీ బృందం సభ్యులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో బస్వరాజ్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి పదోన్నతి పై బదిలీ



**సిర్గాపూర్ జూన్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన వెంకట్ రెడ్డి పదోన్నతి పై గురువారం సంగారెడ్డికి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో పుల్కల్ ఎస్సైగా విధులు నిర్వర్తించిన క్రాంతి పాటిల్ ను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సై వెంకట్ రెడ్డి గత దశాబ్దానికి పైగా జిల్లాలోని కల్హేర్, నారాయణ్ ఖేడ్, న్యాల్కల్, సిర్గాపూర్ పలు పోలీస్ స్టేషన్లలో నీతి, నిజాయతీగా ఎలాంటి రిమార్క్ లేకుండా పని చేయడం పట్ల ఇటీవల ఆయన సిఐగా పదోన్నతి పొందారు.

## భూసమస్యల శాశ్వత పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**వికారాబాద్ జిల్లా తనకు కలెక్టర్ లింగ నాయక్**





**మోమిన్ పేట్ జూన్ 12 (ప్రజా జ్యోతి )**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దే శంతోనే ప్రభుత్వం గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను తలపెట్టిందని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. గురువారంనాడు మండల పరిధిలోని కేసారం , ఇజ్రా చిట్టెంపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించేందుకు, కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తుదారులకు, సహకరిం చేలా, హెల్ప్ డెస్క్ ను, అందుబాటులో ఉంచి, ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా, దరఖాస్తులను, రిజిస్టర్లలో నమోదు చేస్తూ, పూర్తి డాటా ను ఆన్లైన్లో పొందుపరుస్తు న్నామన్నారు. ప్రభుత్వ మార్గదర్శ కాలను, తూచా తప్పకుండా, పాటిస్తూ నూతన ఆర్ఆర్ చట్టం, నిబంధనల ప్రకారం, దరఖాస్తులు స్వీకరించి, వాటి పరిశీలన, విచారణ ప్రక్రియలను నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రవీందర్ డిప్యూటీ ఎమ్మార్వో సురేష్ కుమార్ ఆర్ఐలు, గోవర్ధన్, సరిత, జూనియర్ అసిస్టెంట్లు, మహేష్ గౌడ్, అలివేలు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు రవి, వీణా గ్రామ సీనియర్ నాయకులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చంద్రన్న ఆనందం మైపాల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోతుల బెడద నుండి మా గ్రామాన్ని కాపాడండి

**ప్రజలు పరిసరాలను**

**పరిశుభ్రంగా ఉంచుకోవాలి-ఎంపిడీఓ గ్యామా**




**దోమ జూన్ 12 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గురువారం నాడు గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మోత్కూర్ గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారి దోమ ఎంపిడిఓ గ్యామా గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తాగునీరు,పచ్చదనం పారిశు ధ్యం,శానీటైజేషన్ గురించి ఆరాతీసి గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించడం జరిగింది.అదేవిధంగా గ్రామంలోని సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు కోతుల బెడద గ్రామంలో చాలా ఎక్కువైందని, ప్రజలు ఇండ్లలో నివసించే పరిస్థితి లేదు,పంటలను నాశనం చేస్తున్నాయని కావున ఈ పరిస్థితి నుండి తక్షణమే విముక్తి కలిగించాలని ఎంపీడీవో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,పంచాయితీ సిబ్బంది,హైస్కూల్,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు,అంగన్వాడి టీచర్స్,ఏఎన్ఎం,ఆశవర్కర్లు,మహిళా సంఘం సభ్యులు,మరియు జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్,కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి,చంద్రకాంత్,ఎర్ర సారంగి,పిఏసియస్ డైరెక్టర్ బ్యాగరీ శ్రీనివాస్ మరియు ఎడ్ల చెన్నయ్య,జీడి లింగయ్య,సంపల్లి మల్లేశం,కుమ్మరి విశ్వనాథం,జి.చెంద్రయ్య, దోమ శ్రీను,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**డైట్ ప్రిన్సిపాల్ కె. రామాచారి**



వికారాబాద్ ప్రతినిధి, జూన్ 12(ప్రజా జ్యోతి): ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ వికారాబాద్ యందు ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల బర్తీకి ధరకాస్తులు ఆహ్వానిస్తునట్లు జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ కే. రామాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలాసఫీ సోషియాలజీ, సైకాలజీ, తెలుగు, ఆంగ్లం లో 2 ఖాళీలు, మాథెమాటిక్స్ పెడగాగి, సైన్స్ అండ్ పెడగాగి, సోషల్ సైన్స్ పెడగాగి, వ్యాయామ విద్యా, విసువల్ ఆర్ట్స్ తోపాటు పెర్ఫామింగ్ ఆర్ట్స్ అలాగే ఉర్దూలో ఫిలాసఫీ, సోషియాలజీ, ఉర్దూ లాంగ్వేజ్, మాథెమాటిక్స్ పెడగాగి, సైన్స్ అండ్ పెడగాగి, సోషల్ సైన్స్ పెడగాగి, సంబంధించి 15 పోస్టులకు ఈనెల 13 నుంచి 19 లోగ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విశ్రాంత అధ్యాపకులు 65 సంవత్సరాలు మించకూడదని, నిరుద్యోగ అభ్యర్థులు తగిన సబ్జెక్టులో పీజీ తో పాటు ఎంఎడ్ వారు అర్హులన్నారు. మిగతా వివరాలకు 9441071533 నంబరులో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## తాండూరు పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

**-రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**-డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే**





తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:- తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేసేందుకు వెనకాడేది లేదని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని విలియం మూన్ చౌరస్తా సమీపంలోని రవాణా శాఖ అధికారి కార్యాలయం నుండి రాయల్ కాంట వరకు రూ 21 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిదంగా ఆదర్శ్ నగర్ పాతకుంటలోని వినాయక కన్వెన్షన్ నుండి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు రూ.2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించే సైడ్ డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి సైడ్ రైన్ పనులను చేపట్టే ప్రాంతాన్ని పరిశీలించారు. ఇట్టి పనులను త్వరలోనే ప్రారంభించి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు



**శాస్త్ర వేత్త డాక్టర్. షేక్ .ఎన్. మీరా,**



కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 12 : వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం గురువారం మండలం లోని సంగాయిపేట గ్రామంలో వికసిత కృషి సంకల్ప అభియాన్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్. షేక్ .ఎన్. మీరా, డైరెక్టర్ అటారి జోన్ - %౩% మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంట మార్పిడి చేస్తూ అలాగే పండించిన పంటకి విలువని జోడించినప్పుడు అధిక లాభాలు పొందుతారని రైతులకు సూచించడం జరిగింది. అలాగే డాక్టర్ వి. కే. సింగ్ డైరెక్టర్ క్రీడా మాట్లాడుతూ నెలల్లో సేంద్రియ కార్బనాన్ని పెంపొందిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి దిగుబడులు సాధించాలని వివరించారు అలాగే వ్యవసాయంలో డ్రోన్ వల్ల కలిగే లాభాలను గురించి కూడా వివరించడం జరిగింది.అలాగే భారతీయ వరి పరిశోధన సంస్థ నుండి డాక్టర్ మహేందర్ కుమార్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ మాట్లాడుతూ వరిలో కలుపు మరియు పోషక యాజమాన్య పద్ధతుల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి సురేష్ కుమార్ , డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, ( ఎస్ కే ఎల్ టీ ఎస్ హెచ్ యు) డాక్టర్ కిషన్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్, ( పియుఎన్ ఆర్ టీవియు) మరియు వివిధ కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు పాల్గొనారు అలాగే కృషి విజ్ఞాన కేంద్ర, సీనియర్ సైంటిస్ట్ హెడ్ డా.యస్.డి.నల్కర్, డా.యన్.ప్రతాప్ రెడ్డి, పి.రవి కుమార్, డి.ఎ.వో వినయ్ విన్సెంట్, యం.ఎ.వో. శ్వేత, ఏఈఓ రాజశేఖర్ , కోరమాండల్ ప్రతినిధి శ్యామ్ సుందర్ రెడ్డి , మంజీరా వ్యవసాయ సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు రైతు సోదరులు పాల్గొనారు.

# రేషన్.. పరేషాన్

**ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ**



జహీరాబాద్, జూన్ 12( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ ఝరాసంగం మండల కేంద్రంలో మూడు నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికీ జూన్ 30వ తేదీలోపు వారి కోటా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. 3 నెలల స్టాక్ అందుబాటులో ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయన్నారు.ఝరాసంగం గ్రామంలో ఉదయం, 7.00 సాయంత్రం 10.00 వేళల్లో చౌక ధరల దుకాణాలు తెరిచే ఉంచు తున్నారని రేషన్ డీలర్ బొగ్గుల సంగమేశ్వర్ తెలిపారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా వెంట వెంటనే పరిష్కరిస్తూ రేషన్ లబ్ధిదారుల డీలర్లు ఇబ్బంది పడకుండా ప్రజా పంపిణీ వ్యవస్థ సరిగా జరిగేలా ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నామని సివిల్ సప్లై అధికారులు, రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

**30 శాతం పంపిణీ పూర్తి :**

ఝరాసంగం మండల కేంద్రంలో ఉన్న రేషన్ కార్డుదారులకు ఇప్పటికే 15 శాతం మందికి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేశామని రేషన్ డీలర్ బొగ్గుల సంగమేశ్వర్ ఆయన తెలిపారు. ఝరాసంగం మండల కేంద్ర పరిధిలోని రేషన్ షాపుల్లో 30 శాతం పంపిణీ పూర్తయిందని అధికారి తెలిపారు.

**దుకాణాల వద్ద క్యూ కడుతున్న లబ్ధిదారులు :**

సన్న బియ్యం పంపిణీకి తోడు ఒకేసారి మూడు నెలల సరుకు పంపిణీ చేస్తుండడంతో దుకాణాల వద్ద భారీ రద్దీ ఉంటోంది. అయితే, కేంద్ర ప్రభుత్వం కొత్తగా స్మార్ట్ పీడీఎస్ను అందుబాటులోకి తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. బియ్యం పంపిణీకి ఎక్కువ సమయం పడుతోంది. ముఖ్యంగా ఒక్కో నెలకు సంబంధించి వేర్వేరుగా వేలి ముద్రలు పీఓఎస్ యంత్రంపై ఇవ్వాల్సి ఉండడంతో పంపిణీ నెమ్మదిగా కొనసాగుతోంది.

# అంగన్వాడీలోనే పిల్లల బాల్య దశకు పునాది

**పిల్లలను చేర్పిద్దాం**
**పౌష్టికాహారాన్ని అందిద్దాం**

**అమ్మ మాట అంగన్వాడీ బడిబాట**

**తల్లిదండ్రులకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి**



**తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:** గ్రామం లోని చిన్నారులు మూడేళ్ల వయస్సు పూర్తికాగానే స్థానిక అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించి వారి బాల్య దశకు బంగారు బాటలు వేద్దామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి సూచించారు. గురువారం రోజు తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అమ్మ మాట అంగనవాడి బడిబాట నినాదంతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళ శిశు సంక్షేమ శాఖ( ప్రభుత్వం) ద్వారా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలలోనే పిల్లల బాల్య దశకు పునాది కానుందని చెప్పారు. ఈ విధమైన ఒత్తిడికి లోను కాకుండా స్థానిక అంగనవాడి కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు.

మూడేళ్ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరిని స్థానిక అంగన్వాడిలో చేర్పిద్దామని పిలుపునిచ్చారు. దినసరి పౌష్టికాహారంతో పాటు రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశానుసారం అంగన్వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీ కూడా అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన పిల్లలకు ఏడాదికి రెండు జతల దుస్తులతో పాటుగా వారి ఎదుగుదల ఆరోగ్య విషయాలను ఎప్పటికప్పుడు దగ్గరుండి పరిశీలించే అంగన్వాడి టీచర్లకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక





అంగన్వాడీ టీచర్లు వసంత, ఆశమ్మ, నర్సమ్మ, తుల్జమ్మ,ఆయ విజ్జమ్మ, పిల్లల తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎనుముల తిరుపతిరెడ్డి

**కొడంగల్ జూన్ 12 ప్రజా జ్యోతి :** గురువారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల జిఎన్ లకోటి కాలనీలో పార్కును






కడ అధికారి వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ , కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా ల తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, అనంతరం మొక్కను నాటారు. అనంతరం పలువురు తబ్బిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ , తాసిల్దార్ విజయ్ కుమార్ , వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి , పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మరియు బొంరాస్పేట్ , దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింక్ డాక్యుమెంట్ పోగొట్టిన ప్రకటన


**మూమిన్ పేట్ జూన్ 12( ప్రజా జ్యోతి)** నేనురామావత్ నరేష్, రామావత్ ఫకీరా, వాసి ఇజ్రా చిట్టెంపల్లి తండా, మండలం మొమిన్పేట, జిల్లా వికారాబాద్, ఇటీవల నాకు సంబంధించిన ఓ ముఖ్యమైన నాన్ జుడీషియల్ స్టాంప్ పేపర్ పై సిద్ధమైన లింక్ డాక్యుమెంట్ నం: 2903/2007 ను కోల్పోయాను.

ఈ డాక్యుమెంట్ లో మా గ్రామం మొమిన్పేట కు చెందిన భూమి వివరాలు ఉన్నాయి (సర్వే నంబర్ 335, ప్లాట్ పరిమాణం 200 చదరపు అడుగులు).

ఈ డాక్యుమెంట్ ను నేను ఒక నెల క్రితం, అంటే 10-05-2025 నాడు ఇజ్రా చిట్టెంపల్లి నుండి మొమిన్పేట వైపు బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో పోగొట్టుకున్నాను.




ఈ డాక్యుమెంట్ ఒరిజినల్ కాపీ నాకు చాలా ముఖ్యమైనది. ఎవరైనా ఈ డాక్యుమెంట్‌ను కనుగొంటే, దయచేసి నాకు వెంటనే తెలియజేయగలరు.



కనుగొన్నవారు లేదా దీనికి సంబంధం ఉన్నవారు దయచేసి క్రింద ఇవ్వబడినచిరునామా లేదా ఫోన్ నంబర్‌కి సంప్రదించగలరు: ఫోన్ నంబర్: 9182072416చిరునామా: ఇజ్రా చిట్టెంపల్లి తండా,మండలం: మొమిన్పేట, జిల్లా: వికారాబాద్, కోడ్: 501202.

**బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై బ్లాక్ డస్టుతో మరమ్మత్తు పనులు చేయిస్తున్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్**



**బషీరాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలో సేవాలాల్ విగ్రహం నుంచి పాత పోలీస్ స్టేషన్ వరకు గుంతలే ఉన్నాయి వర్షం పడితే ఆగుంతలో నీరు నిలిచి నిత్యంతిరిగే వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఏర్పడింది. ఇట్టి విషయాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తీసుకెళ్లగా వెంటనే ఆగుంతలకు మరమ్మతు పనులు చేయాలని ఆదేశించడంతో గురువారం రోజు బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై బ్లాక్ డస్ట్ తో పనులు ప్రారంభించడం దీంతో స్థానికులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూఫ్, నరేష్ రాథోడ్, శ్రీకాంత్, కాజా, యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నో ఏండ్ల కళ నిజమైంది

**ఇందిరమ్మ ఇల్లు మంజూరుతో**
**ఆనందంలో లబ్ధిదారులు**



**తాండూర్ జూన్ 12 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం రోజు తాండూరు మండలం బెల్కటూరు గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్నో ఏండ్ల నుంచి ఇల్లు మంజూరు కోసం ఎదురుచూసామని ఆ కళ నేడు నిజమైందని ఇందిరమ్మ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, గుండప్ప, పలువురు లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**తాహశీల్దార్ తారాసింగ్**



**తాండూర్ జూన్ 12 ప్రజా జ్యోతి:** తాండూర్ మండలం బెల్కటూరు గ్రామంలోని రైతు వేదిక భవనంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఇట్టి రెవెన్యూ సదస్సులో పలువురు రైతులు వివిధ భూ సమస్యలపై రెవెన్యూ అధికారుల కు వివరాలను తెలుపుతూ దరఖాస్తులు సమర్పించినట్లు తాండూర్ తాహశీల్దార్ తారా సింగ్ వెల్లడించారు. రైతులు భూ సమస్యలపై తమ దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. గ్రామంలో రెవెన్యూ సదస్సులు పూర్తి అయిన తర్వాత దరఖాస్తులను స్వీకరించడం జరగదని చెప్పారు. భూ సమస్యలున్న రైతులు మిగిలిపోయిన ఎడల నేరుగా మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డి, గుండప్ప, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇద్దరు గొడవపడితే ఒక్కరే గెలుస్తారు రాజీపడితే ఇద్దరు గెలుస్తారు

## జూన్ 14న మెగా లోక్ అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: ఎస్ఐ పి శంకర్



**బషీరాబాద్ జూన్ 12 ప్రజా జ్యోతి:** ఇద్దరు గోడపడితే ఒక్కరే గెలుస్తారు. రాజీపడితే ఇద్దరు గెలుస్తారు అదే ఈనెల 14నజాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ అన్నారు.వికారాబాద్ జిల్లాలో అన్ని న్యాయస్థానంలో ఈ లోక్అదాలత్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో చిన్నపాటి గొడవలు, వ్యక్తిగతంగా ఏవైనా కేసులు, ట్రాఫిక్ ఛానల్ ఇంకా ఎన్ని చిన్నపాటి గొడవలు ఉంటే ఎన్ని రోజుల నుంచి న్యాయస్థానం పెండింగ్ ఉన్న కేసులు ఈనెల14న లోక్ అదాలత్ లోపరిష్కరించుకోవచ్చు, ఏవైనా వెహికల్ చానల్స్ ఉంటే బషీరాబాద్ పిఎస్ కు వచ్చి తెలుసుకోవాలని ఎస్ఐ పి శంకర్ అన్నారు.

# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు పంపిణీ

## ప్రభుత్వ స్కూల్‌లలోనే నాణ్యమైన విద్య: ఎంపిడీఓ గ్యామా



**దోమ జూన్ 12 ( ప్రజా జ్యోతి ) :** గురువారం నుండి పాఠశాలలు తెరుచుకున్న సందర్భంలో మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ విధ్యార్థులకు ఎంపిడిఓ గ్యామా ఉచిత పాఠ్యపుస్తకాలను,స్కూల్ యూనిఫామ్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వలన నాణ్యమైన విధ్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ అధునాతనమైన భోధనోపకరణాలు ఆహ్లాదకరమైన వాతావరణం అన్ని అందుతాయి కావున గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులు ఆలోచించి తప్పకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు,ఉపాధ్యాయ బృందం,పంచాయితీ సెక్రటరీ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.ఆనంద్,చంద్రకాంత్,రాఘవేంధర్,ఎర్రసారంగి,బ్యాగరీ శ్రీనివాస్ మరియు లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తులు



**సిర్గాపూర్ జూన్ 12(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలోని కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలని సిర్గాపూర్ వ్యవసాయ అధికారి ఏవో హరికృష్ణ సూచించారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు 06.06.2025 వరకు పట్టా పొందిన రైతులు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతు భరోసాకు చివరి తేదీ 20.06.2025

దరఖాస్తు కావాల్సిన పత్రాలు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు సంబంధిత ఏఈఓలకు సమర్పించాలని తెలిపారు.

# కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మొదటి పేజీ తరువాయి...**

నిర్మాణంకు మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ చేశారు.

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు తనకు మంజూరు అయినందుకు ఆనందంతో సింగపాక మల్లవ్వ కంటతడి పెట్టగా ఓదార్చారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రతి నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల రుణం అందజేస్తున్నట్లు వెల్లడించారు.



ప్రతి ఇందిరమ్మ ఇళ్లు కు 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇల్లు పనులు వెంట వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుందన్నారు. గ్రామంలో ఉన్న పెద్దలు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే వారికి సహకరించాలని, ఇల్లు కట్టి చూడు పెళ్లి చేసి చూడు అంటారని అందరూ ఇల్లు పూర్తి చేసుకోవాలన్నారు. గత 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఎదురు చూశామన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గం మొత్తం 400 డబుల్ బెడ్ రూం లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని మరో రెండు నెలల్లో 3500 ఇందిరమ్మ ఇళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఇళ్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని అర్హులైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.


**ఉపాధి పనులను పరిశీలించిన మంత్రి పొన్నం:**

హుస్నాబాద్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న మార్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులలో భాగంగా చెట్లు నాటే విధానంను పరిశీలించారు. విద్యుత్ స్తంభాలు, కేబుల్ ల కింద నాటడం వల్ల ఉపయోగం లేదని వైర్లు ఉన్న ప్రదేశం కాకుండా లోపల వైపు చెట్లు నాటాలని సూచించారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతూ ఈత, తాటి చెట్లు నాటాలని సూచించారు. ఒక రోజుకు ఉపాధి హామీ కింద ఒక్కొక్కరు ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఏ ఏ మొక్కలు నాటుతున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లాలో మొక్కలు నాటడంలో టార్గెట్ పూర్తి చేయాలని, విధిగా మొక్కలు నాటడం తోపాటు వాటిని సంరక్షించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ కు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారులు

**కోడంగల్ జూన్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మండల కేంద్రంలో గల వ్యవసాయ శాఖ కార్యాలయము సమయపాలన పాటించడం లేదని రైతులు తెలిపారు, గురువారం పలువురు రైతులు వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ శంకర్ రాథోడ్ కలిసి తమ గోడు విన్నవించుకోవడానికి వచ్చామని 10:30 దాటిన రాకపోవడం ఏంటని ప్రశ్నించారు ఇంతకు ముందు కూడా చాలా దాదాపు 11 గంటలైనా కూడా కార్యాలయానికి ఎవరూ రాలేదని పలువురు రైతులు వాపోయారు, సీఎం సొంత నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఏడిఏ, మరియు మిగతా అధికారులు ఏమీ పట్టనట్టు వివరించడం సరికాదని ఇప్పటికైనా సమయపాలన పాటించాలని రైతుల వినతులను పట్టించుకోవాలని కోరారు.



# విమాన ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

**పరిగి, జూన్ 12 (ప్రజాజ్యోతి) :** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాదం పట్ల పరిగి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నివాసాల మీద విమానం కూలడంతో జరిగిన ఘోర ప్రమాదంలో ప్రయాణికులు, సామాన్యులు, వైద్య విద్యార్థులు మరణించడం పట్ల మహేష్ రెడ్డి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలను ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా వారి కుటుంబాలను ఆదుకోవాలని, ఆప్తులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. పవిత్రమైన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



